

# తప్పిపోయిన పెళ్లికూతురు

## రాధాకృష్ణ

వంటింటిలోంచి రంయిమని చక్కా వచ్చిన కృష్ణాబాయి "మరీ విడ్డూరం పిల్లకి తల్లి, తండ్రి వున్నప్పుడు వాళ్ళు వచ్చి మనల్ని అడగడం-లాంఛనాలు అవి ఇవి జరపడం ఏమీ లేకుండా-పిల్ల పిల్లవాడు ఎక్కడో విమానంలోనుంచి ఊడిపడ్డ దొర దొరసానుల్లా రిజిస్ట్రేషన్ పెళ్ళికి ఉద్రూత లూగడంకంటే మరేమన్నా విరుద్ధం వుంటా" అంది. "పిల్లకి తల్లి లేదు ఉన్నది సవతితల్లి తండ్రికి పిల్లకు పొత్తులేదు కనకనే పిల్ల సెలవు మీద పట్నం వచ్చినా తండ్రి ఇంటికి వెళ్ళక పరశువాకంలోని ఆనందభవన్ హోటల్లో బస చేసింది" అన్నాడు రంగయ్య.

"అలా అయితే అన్నయ్యా! తండ్రితో తగవుపడ్డ పిల్ల-తండ్రి ఒప్పుదల పొందకుండానే రామూన్ని పెళ్ళాడటానికి తయారయిందన్న మాట కట్టుగుడ్డలతో కాపరానికి వస్తుంది ఓ నగ, ఓ నాణెం-పుట్టించేవాడు ఓ ముద్దు మురిపెం జరపడం అవేమీ వుండవు బాగుందమ్మా."

"కట్టుబట్టలేం కర్మం పెళ్ళి చేసు కొనటానికి ఏనాడైతే అబ్బాయి, ఆ పిల్లా స్థిరపరుచుకొన్నారో ఆనాటినుంచి ఇద్దరూ ఒక్క కాని అయినా వృధాగా ఖర్చుపెట్టకుండా బ్యాంకులో దాచుకుంటు న్నారు. తిండి, గుడ్డా సైన్యందేనాయె ఇక వీళ్ళకి ఖర్చేముంది?"

ఈ మాటలన్నీ ఇంతవరకు ఉల కక్కుండా, పలక్కుండా కూర్చుని వింటున్న సావిత్రమ్మ లేచి "సరే, అంతాబాగానే వుంది. ఆవిడ విమర్శ-మీ సంజాయిషీని. రెండి పదిదాటింది మీరు ఎలాగో ఓసారి ప్రక్కవీధికివెళ్ళి నర సమ్మని, వెంకట్రామయ్యని తెల్లారేసరి కల్లా ఇక్కడకు రమ్మని చెప్పిరండి." అంది

తెల్లవారేసరికి రంగయ్య ఇంటికి రిక్షాలమీద, కార్లమీద మొత్తం ఓ ఇరవై మంది బంధువులు, స్నేహితులు దిగారు రంగయ్య కుమారుడు రామారావు తలంటుకుని, కొత్త సూట్ వేసుకుని మేడమీదనుంచి క్రింది హాల్లోకి వచ్చాడు స్నేహితులను, బంధువులను పలకరించి దగ్గరలోనే వున్న డిస్పెన్సరీకి వెళ్ళి ఫోన్‌లో ఆనందభవనంలో వున్న లీలను పిలిచాడు.

"హల్లో! డియర్! పదిన్నరకల్లా టాక్సీలో రిజిస్ట్రార్ ఆఫీసుకు వస్తా. ఎక్కడ! సెకండ్‌లైన్ బీచ్ కదూ! మీరంతా ఎలా వస్తారు?" అని అడిగింది లీల

"నాన్నగారు ఓ టాక్సీని పిలిపించ మన్నారు మిగిలిన మిత్రులలో కొందరు వాళ్ళ కార్లమీదే వస్తారు. బంధువుల మాట...?"

"నో డియర్! నేను పంపిస్తాన్లే రెండు టాక్సీలు ఇక్కడ వున్నాయి"

"థాంక్స్ డార్లింగ్" అని రిసీవరు అక్కడపెట్టి, నవ్వుముఖంతో రామా రావు తిరిగి వచ్చాడు కాఫీత్రాగిన తర్వాత ఓ అరగంటసేపు హాల్లోనే వుండి, అక్కడ తల్లి, మేనత్త, భోజనా లకు చేస్తున్న కంజాయింపు అంతా చూసి పైకి వెళ్ళగానే నెల్లూరినుంచి వచ్చిన పినతల్లికొడుకు సుందరం పైకి తయారై నాడు

రామారావు కాస్సేపు 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రికచూసి, పైకి వచ్చిన సుందరాన్ని కావిలించుకొని, 'తమ్ముడూ, ఎన్నాళ్ళకు కలుసుకున్నాంరా' అన్నాడు

సుందరం, రామారావు చిన్నప్పటి నుంచి ఒక్కచోటే వున్నారు యుద్ధంలో తాను ఎక్కడెక్కడ తిరిగినది, అక్కడి ప్రజల ఆచార వ్యవహారాలు, భాష, సంప్రదాయాలు అన్నీ టూకీగా సుంద రంతో చెప్పుకువచ్చాడు రామారావు

"అన్నా! ఈ అమ్మాయి లీల ఎవరు?" అని సుందరం అడిగాడు

"అది చాలా పెద్దగాథ బాబ్జీ! ఆ పిల్లను నేను మొదట సిసిలీలో కలుసుకొన్నా ఆ తర్వాత సైప్రస్‌లో ఒకసారి తారసిల్లాం అప్పట్లో ఆమె ఆర్మీ ప్రధాన కార్యాలయంలో టైపిస్టుగా వుండేది. ఆ తర్వాత వాకీ దళానికి ట్రాన్స్‌ఫర్ అయింది దానితో పైకి వచ్చి డిప్యూటీ సూపర్నెంటు పదవి నందుకుంది ఆ అమ్మాయి తండ్రి లక్షాధికారి పట్నంలో పెద్ద వ్యాపారం చేస్తున్నారు తండ్రి ఎవరో టైపిస్టుగా వచ్చిన క్రైస్తవ యువతితో స్నేహం చేశాడు లీలకీ, ఆవిడకీ పడింది కాదు. ఆవిడ ఈ పిల్లపై పెత్తనం చెయ్యడానికి ప్రయత్నించింది అది కిట్టక బయటకువచ్చి వేరే వుంది "

"ఇంతకీ పెళ్ళిచేసుకోవాలనే కోర్కె మీ ఇద్దరికీ ఎప్పుడు కలిగింది?"

"సిసిలీలో వుండగానే! కలుసుకొన్న వారంరోజులకే ఒకరిపై ఒకరికి ఇష్టం ఏర్పడిందని గ్రహించుకున్నాం నేనే ముందు ప్రపోజ్ చేశా "

"ఆవిడ డిస్పోజ్ చేసింది అంతే కదా?"

గోడనున్న గడియారం టంగు టంగున పది కొట్టింది రిజిస్ట్రార్ ఆఫీసుకి మనమంతా ఎందుకని కొందరు ఇంటిదగ్గరే వుండిపోతామన్నారు. ఇద్దరు ముగ్గురు బస్సుమీద వస్తామని బయలుదేరి వెళ్ళారు స్నేహితులవి ఒక చిన్న కారు, ఓ టాక్సీ వచ్చాయి. ఇంతలో మరి రెండు టాక్సీలు వచ్చి నిలబడ్డాయి

'లీల పంపిన కార్లవి అక్కడకు వచ్చేవారి నందరినీ ఎక్కి కూచోమను' అని తండ్రితో రామారావు చెప్పాడు. మొత్తం నాలుగు కార్లలోను 16 గురు సర్దుకున్నారు

రామారావు, సుందరం ఒక కారులో కూర్చున్నారు 10-10 గంటలకు సరిగ్గా కార్లు బయలుదేరాయి 10-25 కల్లా రిజిస్ట్రార్ ఆఫీసుముందు ఆగాయి

10-40 లకు సరిగా రిజిస్ట్రార్ కారులో వచ్చి లోపలికి వెళ్ళాడు రామారావు మరో అయిదునిమిషాలకు లోపలకు వెళ్ళి ఆయనతో ఈ విషయం చెప్పాడు. 10-45 అయింది లీల రాలేదు.

10-45, 10-50; 10-55 అయింది. లీల రాలేదు రిజిస్ట్రార్ రామారావును పిలిచి, "ఇంకా ఆ అమ్మాయి రాలేదా?" అని అడిగాడు

రామారావు ముఖం వెలవెల పోసాగింది. తల్లి సావిత్రమ్మ 'అయ్యో! ఇదేం కర్మమమ్మా కృష్ణాబాయి తల్లి ఇంకా వచ్చింది కాదు' అని కంటనీరు పెట్టుకుంటున్నది కృష్ణాబాయి కాలు కాలిన పిల్లిలా వరండాలోనుంచి రోడ్డు మీదికి-రోడ్డుమీది నుంచి వరండాలోకి తిరుగుతున్నది అందరిలోను ఆశాభంగం స్ఫుటంగా కనిపించింది

రంగయ్య "నాయనా! ప్రొద్దుట

ఫోన్‌లో జ్ఞాపకం చెయ్యలేకపోయావా?" అన్నాడు

"చేశాను నాన్నా పదిన్నరకల్లా వస్తానంది రెండు టాక్సీలు పంపిస్తానంది తను మరో టాక్సీలో బయలుదేరి వస్తానంది. టాక్సీలు పంపించింది. ఏదైనా ప్రమాదం సంభవించి వుండదు కదా!"

సుందరం "అన్నా! మళ్ళీ ఫోన్ చేద్దాం" అన్నాడు

రామారావు రిజిష్ట్రార్ ఆఫీస్‌లోనే వున్న టెలిఫోన్ దగ్గరికి వెళ్ళి 'ఆనంద భవన్'కి రింగ్ అప్ చేశాడు.

హోటల్ యజమాని పలికాడు. ఆయన అయ్యరు

"రూమ్ నెంబర్ 7 లోని పిల్ల 10-30 కు టాక్సీలో రిజిష్ట్రార్ ఆఫీస్ కుదా పూడ్చింది సార్ అక్కడకు ఇంకా రానేలేదేమి? తనకు కల్యాణ మనిదా సెప్పింది మేడమీదినుంచి క్రిందికి దిగి రాంగానే కాఫీ ఇస్తిని. ఏమైనా డేంజర్‌లో పడిందా? ఏమప్పా ఇది?" అన్నాడు

రామారావు రిజిష్ట్రార్‌తో ఈవిషయం చెప్పాడు అతని ఆరాటంచూసి రిజిష్ట్రార్ జాలిపడ్డాడు

"పోనీ! ఒకసారి హోటల్‌కుపోయి చూసిరండి! ఏం జరుగుతుంటో తెలుస్తుంది" అన్నాడు రిజిష్ట్రార్

రామారావు అలానే అని కారు ఎక్కాడు కారులో అతడు, కూర్చోగానే రంగయ్య నేనుకూడా వస్తా బాబూ అన్నాడు. మరో గంట తమకోసం వేచి వుండి, తర్వాత అందరినీ ఇంటికి తీసుకు పొమ్మని సుందరంతో చెప్పి రామారావు బయలుదేరాడు

ఆనందభవన్‌కు వెళ్ళగానే రామారావుకు అయ్యరు కన్పించాడు. జరిగినది అయ్యరుతో చెప్పాడు. 10-20 కల్లా లీల మేడ మీదినుంచి క్రిందికి దిగిందని, తనకు కల్యాణమని చెప్పిందని తాను కాఫీ ఇచ్చి ఆశీర్వదించానని పూసగ్రుచ్చి నట్టు చెప్పుకువచ్చాడు

"బయలుదేరేటప్పుడు సంతోషంగానే వుందా?" అని రామారావు అడగ్గా అయ్యర్ 'అదేం సార్! నిండా ఆనందాగా హుషారుగా వుండింది' అన్నాడు.

టాక్సీలో కూర్చుకుని, వెళ్ళి వస్తానని తనతో మరొకసారి చెప్పి ఆమె వెళ్ళిందన్నాడు కూడా!

'ఒకసారి నేను ఆమె గదిని చూడవచ్చా?' అని రామారావు అడిగాడు

"చూడవచ్చు గాని తాళంచెవి డూప్లికేట్ మీ దగ్గర వుండిందా" అని అయ్యర్ అరవ తెలుగులోనే అడిగాడు.

ఉందని ఒక క్లీనర్ వెంటరాగా రామారావు, తండ్రి పైకి వెళ్ళారు బెడ్డింగ్ చుట్టబడి వుంది సూట్‌కేసుకు తాళం వేసి వుంది. టేబుల్ పైన టాయిలెట్ సామగ్రి, అద్దం, దువ్వెన వున్నాయి సరే-ఇక్కడ చూడవలసిందేమీ లేదు అని

రామారావు క్రిందికి వచ్చి "ఇంక ఏంచేద్దాం" అని అడిగాడు

"వెళ్ళి పోలీసు రిపోర్టు చెయ్యండి" అన్నాడు అయ్యరు

రామారావు తండ్రితో తిన్నగా వెపేరీ పోలీసు స్టేషనుకు వెళ్ళి జరిగినదంతా రిపోర్టు చేశాడు

సార్జెంట్ మిల్లర్ రామారావుతో ఆనాటి ఉదయాన పరశువాకం వేపేరీలలో ఎక్కడా కారు ప్రమాదం జరిగిన జాడ లేదని, అలా ఏదైనా ప్రమాదం సంభవించివుంటే తమకు తప్పక తెలిసి వుండేదని, అన్నాడు

ఈ విషయం క్రైమ్ బ్రాంచికి తెలియజేసి తప్పిపోయిన పెళ్ళికూతురును గురించి దర్యాప్తు చేయిస్తానని కూడా చెప్పాడు

ఆనందభవనంకు సమీపంగా ఇంగ్లీష్ టాక్సీ కంపెని, రాక్సీ టాకీస్ దగ్గర వెర్నన్ టాక్సీ కంపెని వున్నవని రైటర్ చెప్పగా సార్జెంట్ అక్కడకు ఫోన్ చేశాడు ఆ కంపెనీల టాక్సీ కార్లను రెండింటిని ఆనందభవన్ నుంచి లీల అనే ఆమె పిలిపించి మాంబళం పంపిందని కంపెనీయజమానులుచెప్పారు.

ఇక ఆనందభవన్ హోటల్ ప్రాంతంలో మరో టాక్సీ కంపెనీ లేదు.

ఎగ్మూర్ లో వున్న కంపెనీలకు ఫోన్ చెయ్యగా ఉదయంనుంచి పనిపాటు లేక షెడ్డుల్లోనే తమ కార్లు పడి వున్నాయని జవాబు వచ్చింది.

"అయితే ఈ కొత్తటాక్సీ ఎక్కణ్ణుంచి వచ్చింది ?" అన్నాడు సార్జెంట్.

రామారావు, రంగయ్య ఒకరి ముఖం ఒకరు చూచుకొన్నారు

* * *

సావిత్రమ్మ శాంతస్వభావురాలు. ఉన్నదానితో తృప్తిగా, సుఖంగా కాలక్షేపం చేసే మనిషి భర్త రంగయ్య నెల్లూరినుంచి పట్నం వచ్చి 30 ఏళ్ళయింది వచ్చి షాహుకారు దగ్గర గుమాస్తాగా చేరాడు ఆ తర్వాత తానే చిన్న వ్యాపారం స్వంతంగా ప్రారంభించాడు. నాలుగు రాళ్ళు సంపాదించి వ్యాపారం వృద్ధి చేశాడు ఆ తర్వాత కంట్రాక్టులు, అవి మొదలుపెట్టాడు యుద్ధకాలంలో సైనికులకు గుడ్డలు కుట్టటానికి, కూరగాయలు మొదలైనవి సప్లయి చెయ్యటానికి–ఇలాగే ఎన్నో కాంట్రాక్టులు ఒప్పుకొన్నాడు డబ్బు బాగా సంపాదించాడు పదహారు వేల రూపాయలు పెట్టి ఒక ఇల్లు కొన్నాడు మాంబళంలోనే

కొడుకు రామారావు బి ఏ ప్యాసైనాడు కొన్నాళ్ళు ఏదో ఒక మిల్లులో పనిచేశాడు ఆ ఉద్యోగంగాని, తండ్రి కాంట్రాక్టుల వ్యాపారంగాని రుచించలేదు దేశాన్ని చూడాలనే కోర్కె కల్గా, ఎవరితోను చెప్పకుండా సైన్యంలో చేరాడు. ఇరాక్, ఇరాన్లకు, ఆ తర్వాత

ఇటలీకి వెళ్ళాడు జమాదార్ హోదా నందుకున్నాడు సెలవుమీద ఇప్పుడు ఇంటికి వచ్చాడు వచ్చి పెళ్ళి విషయమై తాను చేసుకున్న ఏర్పాటును తెలియ జేసాడు మేనరికం మాట తలపెట్టవద్ద న్నాడు

కృష్ణాబాయి వితంతువు పెళ్ళి అయిన అయిదవ రోజునే భర్త మరణిం చిన అభాగిని అయితే రంగయ్య ఆమెకు చదువు చెప్పించాడు. ఆ తర్వాత ఆమె నర్సుగా, మంత్రసానిగా శిక్షణ పొందింది. రంగయ్య ఆమెను మళ్ళీ పెళ్ళి చేసుకోమన్నాడుగాని ఆమె వద్దంది పెళ్ళయిన అయిదోనాడే తన భర్త మర ణించటం ఆమె మనస్సులో నాటికి నేటికీ మాయని మచ్చలా నిలిచిపోయింది ఆమె ఎగ్మూరులో ఎవరో డాక్టర్ దగ్గర నర్సుగా పనిచేస్తోంది

కొడుకు పెళ్ళి తప్పిపోయిన మర్నాటి ఉదయం సావిత్రమ్మ భర్త దగ్గరకు వచ్చింది. ఏవో లెఖ్ఖలు వేసుకుంటున్న రంగయ్య ఆమెను చూసి తెల్లబోయాడు. సావిత్రమ్మ ఏడుస్తున్నది

"ఎందుకే" అన్నాడు.

"నేను ఇన్నేళ్ళు ఇక్కడ సుఖంగా వున్నాను. నలుగురిలో తల ఎత్తుకుని బ్రతికాను కాని అబ్బాయి పెళ్ళి తప్పి పోవడంవల్ల నా తల కొట్టిలేసినట్లయింది. ఈ ఇంట్లో ఇక ఒక్క క్షణం వుండ లేను ఓ నాలుగు నెలలపాటు నెల్లూరో, పోనీ మా అమ్మగారి వూరో పోయివద్దా రండి నా మనస్సు మనస్సులో లేదు గుండె బ్రద్దలై పోతోం..." అంది

"అయ్యో వెర్రిదానా! పీటలమీద పెళ్ళిళ్ళు ఎన్ని తప్పిపోవటంలేదు అలాగే ఇదీని ఇంతకీ ఆ పిల్ల ఏమ యిందో తెలియడంలేదు అబ్బాయి ఏడీ?"

"సెలవయిపోయిందిటగా రేపు బయలుదేరి వెళ్ళిపోతానన్నాడు. పట్నంలో ఎవరో పై ఉద్యోగితో మాట్లాడిరావాలని వెళ్ళాడు."

రంగయ్య లేచాడు చుట్ట వెలిగించి చావడిలోకి వచ్చాడు బల్లపై వున్న 'ఆంధ్రపత్రిక' తీసి ఓసారి పుటలు తిరగ వేశాడు

"ఏం చేద్దాం?" అంది సావిత్రమ్మ.

"అదేనోయ్ నేను ఆలోచిస్తున్న దిన్నీ" అన్నాడు రంగయ్య

ఇంతలో ఒక కారువచ్చి వీధిలో గుమ్మంముందు ఆగింది కృష్ణాబాయి, సుందరం కారులోంచి దిగారు

"ఎక్కడనుంచే మరదలా, కారెక్కి మరీ వచ్చావు" అంది సావిత్రమ్మ

"కారెక్కి రాలేదు పొగరెక్కి రాలేదు. ఇంకా నయం...పెళ్ళి తప్పి పోయిందల్లా మంచిదయిపోయింది లేక పోతే ఆ తర్వాత వదిలించుకొనడానికి మన తాతలు దిగిరావలసి ఉండేది" అంది కృష్ణాబాయి



"ఏం జరిగింది సుందూ?" అన్నాడు రంగయ్య.

"చెప్పవమ్మా!" అన్నాడు సుందరం

"ఏముంది? ఆ అమ్మాయికి ఇది వరకే పెళ్ళి అయింది" అంది కృష్ణాబాయి.

"ఆఁ" అని సావిత్రమ్మ, రంగయ్య ఒక్కసారే అన్నారు

"ఎల్లా తెలిసింది మీకు?" అని అడిగాడు రంగయ్య.

"పెళ్ళి దర్యాప్తుచేస్తే తెలిసింది ఇంకా చాలా గ్రంథం వుంది. ఆ అమ్మాయి సామాన్యురాలు కాదు అబ్బో! నీ కొడుకులాంటి వాళ్ళని చాలామందిని చూసింది"

"నిజమే? అర్థం పర్థం తెలియని మనవాణ్ణి మోసం చేసేపాటి పెద్దదేం ఆ పిల్ల?" అంది సావిత్రమ్మ.

"మెల్లిగా అంటున్నావా ఇంకా? ఆమె దుర్మార్గురాలని నాకు తెలుసు. ఆ పిల్లని మొదట చూడగానే తట్టింది నాకు" అంది కృష్ణాబాయి

"తనకు అంతకుముందు పెళ్ళి అయిన మాట రాముంతో చెప్పనే లేదూ?" అని మళ్ళీ అడిగింది సావిత్రమ్మ.

"నీకేం పిచ్చా? ఎందుకు చెబుతుంది?" అంది కృష్ణాబాయి.

"అయితే ఎందుకు ఆఖరు నిమిషంలో పారిపోయినట్టు? భయపడా?" అన్నాడు రంగయ్య

"భయమూ లేదు, భక్తి లేదు. ఇష్టం లేక" అంది కృష్ణాబాయి.

"ఇష్టంలేని పిల్ల ఇంతవరకు గొడవ ఎందుకు పెంచింది ముందే చెప్పలేక పోయిందా?"

"ఎందుకు చెబుతుంది. పిల్ల నీ కొడుకు అందంమాసి మూర్ఛపోలేదు. ఆ సంపాదించిన నాలుగురాళ్ళు లాక్కోవాలని వేసింది ఎత్తు"

"ఏమిటది?"

"ఏమిటా చూడు ఇదిగో" అని కృష్ణాబాయి తన చేతి సంచీనుంచి ఒక బ్యాంకు పాస్‌బుక్కు, చెక్కు పుస్తకం తీసి ఇలా అంది

"ఇదిగో ఇద్దరి పేరా వుంది బాంకులో ఎకౌంటు 21 వ తేదీని బ్యాంకులో వున్న మొత్తం 2,100 రూపాయలలోన, 2,000 రూపాయలు తీసివేయబడి వున్నాయి. మిగిలిన వందరూపాయలు బ్యాంకు రూల్స్ ప్రకారం డిపాజిట్టుగా వుండాలికే."

"ఆ! ఎంతపనీ?" అంది సావిత్రమ్మ

'అయితే ఆ మొత్తం అంతా తీసుకుని ఆ అమ్మాయి ఉడాయించిందంటావా?'' అన్నాడు రంగయ్య

"దీనికోసమే పిల్ల పాచిక వేసింది పాచిక పారింది ఎగిరిపోయింది అందుకే పరకువాకం, ఎగ్మూరు, వెపేరీలలో ఎక్కడా లేని టాక్సీని మరెక్కణ్ణుంచో పిలిపించింది. ఎందుకు? ఎవరికీ అనుమానం కలక్కుండా వుండడానికి"

రంగయ్య కళ్ళజోడు సవరించుకొని చెక్కుబుక్కు, పాస్‌బుక్కు పరిశీలించి, ముక్కుమీద వ్రేలు పెట్టుకొని "వాజెమ్మ ఎంత మోసంలో పడిపోయాడు?" అన్నాడు

"ఈ పుస్తకాలు నీ కెక్కడ దొరికాయి?'' అని ప్రశ్నించింది సావిత్రమ్మ.

"ఎక్కడెక్కడికి తిరిగాం నేనూ, వీడూను? నిన్న మధ్యాహ్నంనుంచీ ఈ పనిమీదే వున్నాం ఉదయంనుంచీ తిండి తిప్పలు లేవు. డాక్టరుగారికి ఫోన్‌చేసి చక్కాపోయాం. ఆ పిల్ల బసచేసిన హోటల్ గదిలోకి వెళ్ళి సోదా చేశాం మారుతాళంతో సూట్‌కేస్ తెరిచి చూశాం.

ఇది కనిపించింది ఓ చిన్న నోట్ బుక్కుకూడా దొరికింది దానిలో ఒక ఎడ్రస్ వ్రాసిఉంది ఆ ఎడ్రస్ ఎక్కడో జార్జిటౌన్‌లో సెంబుదాస్ వీధిలో వుంది అది పెద్ద మేడ. నాలుగు అంతస్తులది ఆ మేడ కొస అంతస్తులో ఈవిడగారు, భర్తతో కాపరం వెలిగించింది కొంత కాలం ఆయనగారు ఎక్కడో ఓడల్లో

పనిచేస్తాడు ఏడాదికి రెండుసార్లో మూడు సార్లో వస్తాడుట దర్వాన్ చెప్పిన వర్ణనకీ, పిల్ల రూపురేఖలకి సరిగ్గా అతికింది. పేరు జ్ఞాపకం లేదన్నాడు బహుశా మరో పేరుతో కాపరం చేసివుంటుంది. వాకిదళంలో చేరాక ఆ గది వదిలిపెట్టింది చేరిన తర్వాతకూడా ఒకటి రెండుసార్లు ఆ ఉద్యోగపు దుస్తులు ధరించి అక్కడకు వచ్చిందట"

ఇదంతా విని సావిత్రమ్మ, రంగయ్య నిశ్చేష్టులైనారు

"అయితే ఆ పిల్లకి ఇదివరకే మొగుడున్నాడంటావు."

"ఏమో, మాకు ఇప్పటికి తెలిసిన వైనాన్నిబట్టి అలాగే అనుకోవాలి అద్దె మాత్రం ఎవరో ముసలాయన వచ్చి ఏడాదికి-ఆరేసి నెల్లకు సరిపడ ఒకసారే చెల్లిస్తూ వుండేవాడట మీకేం - మీరు ఇల్లాగే గోళ్ళు గిల్లుకుంటూ కూర్చోండి. అ పిల్ల ఎంత తెలివైనదైనా ఎప్పటికీ పారిపోలేదు ముప్పతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్ళు త్రాగిస్తాం రా సుందరం! పోలీస్‌స్టేషన్‌కు పోయి రిపోర్టు చేద్దాం" అని కృష్ణాబాయి లేచింది

ఆవిడా సుందరం టాక్సీలో చక్కా పోయారు

* * *

లీల కళ్ళు తెరిచి, చుట్టూ ఒకసారి పరికించి చూసింది. తల దిమ్ముగా వున్నట్లుంది ఎక్కడ వున్నానా అని యోచించింది. ఆ గదిలో ఒక కుర్చీ, ఒక బల్ల వున్నాయి. అంతే మెల్లగా మోచేతి నానుకొని తల ఎత్తి నాలుగువైపుల చూసింది ఒక కుర్చీ, ఒక బల్ల తప్ప మరేమీ లేకుండా వున్న ఆ గది ఏమో కొంచెం నిరుత్సాహమే కలిగించింది

ఇంతలో ప్రక్కగది తలుపు తెరచుకొని ఒక ఆమె వచ్చింది 'ఎల్లా వుందమ్మా. లే ముందు ముఖం కడుక్కో. ఆ తర్వాత కొంచెం కాఫీ త్రాగుదువుగాని అంది ఆమె తాను నర్సునని పరిచయపరుచుకుంది

లీల మెల్లగా లేచి మంచంమీదే కూర్చుంది నర్సు వచ్చి దంతధావనం చేయించి, ఆ తర్వాత ముందు కొంచెం మందు-ఆ పైన కాఫీ ఇచ్చింది కాఫీ త్రాగిన తర్వాత లీల మనస్సు కొంచెం స్వస్థత చెందింది జరిగినదంతా ఆమె కళ్ళకు ఒక ఫిలిం దృశ్యంలా తోచింది. హోటల్-అయ్యరుతో తాను పెళ్ళిమాట చెప్పడం-అయ్యరు కాఫీ తెచ్చి ఇవ్వడం-తన్ను అభినందించడం-ఆ పైన తాను టాక్సీ ఎక్కి బయలుదేరడం అన్నీ ఆమె మనోవీధిని తటిల్లతల్లా మెరిశాయి

వెంటనే 'నర్స్! ఇలారా' అంది. నర్సు దగ్గరకు వచ్చింది

"ఏమిటిది? నే నెక్కడ వున్నాను? ఇక్కడికి ఎవరు తీసుకువచ్చారు? నాకు వివాహం కావలసివుంది. నేను రిజిష్ట్రారు ఆఫీసుకు బయలుదేరాను నా కోసం

రామారావు అక్కడ కనిపెట్టుకు వుంటాడు. ఈ గది ఏమిటి? నేనెక్కడ వున్నట్లు చెప్పు" అంది లీల.

"తొందరపడకు ఉద్రేకపడితే నీకింకా చెడుపుగాని లాభం లేదు నువ్వు చెబుతున్నది నిన్నటి మాట. నీకు ఒంట్లో బాగాలేదు కాస్సేపు పడుకుని నిద్రపో"

"నాకేం రోగంలేదు. నిక్షేపంలా వున్నాను. రామారావును నేను చూడాలి. ఏడీ? అతడు ఎక్కడకు వెళ్ళాడు?"

అని మంచంమీద నుంచి క్రిందకు దిగబోయింది లీల

"కంగారుపడకు, ఆగు. తలుపు బయట తాళం వుంది. నాకు నువ్వు అడిగిన విషయాలు ఏమీ తెలియవు. కాస్సేపు శాంతంగా వుంటే శ్రీనివాసన్ గారు వస్తారు ఆయన అన్నీ చెబుతారు

"శ్రీనివాసన్‌గారు ఎవరు?"

"లాయర్ చాలా మంచివాడు. ఆయనే నిన్ను జాగ్రత్తగా చూస్తూ వుండమని నాతో చెప్పి వెళ్ళారు. చాలా దయగలవాడు తల్లీ" అని చెప్పి నర్సు ప్రక్కగదిలోకి చక్కా వెళ్ళింది

తానున్న గదికి కిటికీ వుంది. కాని కిటికీ అవతల మరోగది చీకటితో నిండివుంది

ఎలాచూసినా కనిపించడంలేదు ఎవరీ శ్రీనివాసన్ అనుకుంటూ రిస్టువాచీ వంక చూసింది. 9-30 అయింది

ఇంతలోనే మరోతలుపు తెరుచుకుని ఒకతను వచ్చాడు. ఆ దుస్తులు-నడక-ముఖవైఖరి చూస్తే లాయర్‌లాగే వున్నాడు ఇతడే శ్రీనివాసన్ అయి వుండవచ్చు ననుకుని లీల లేచి కూర్చోబోయింది

'లేవకు తల్లీ, ఏమీ భయం లేదు అంటూ కుర్చీ మంచం దగ్గరగా లాక్కుని కూర్చున్నాడు,

"ఇప్పుడు కొంచెం నయంగానే వుంది కదూ? నర్సు ఫోన్ చేసింది నాతో మాట్లాడాలని అన్నావా అమ్మా. ఏం కావాలో చెప్పు." అన్నాడు శ్రీనివాసన్

"నేను మీతో మాట్లాడతా ననలేదే మీకు కబురంపమని కూడా చెప్పలేదు. మీరెవరో నాకు తెలియదాయె నాకు మీతో ఏం మాటలుంటాయి? కాని ఏమిటి నాకీ నిర్బంధం? నే నిప్పుడు ఎక్కడ వున్నాను? ఇక్కడకి ఎలా వచ్చాను? ఏడీ నా స్నేహితుడు రామారావు? ముందు వీటికి సమాధానం చెప్పండి?"

"వాటికి సమాధానాలు చెప్పడానికి నాకు అధికారం లేదు మీ తండ్రిగారి ఆజ్ఞపైనే నిన్ను ఇక్కడకు తీసుకు వచ్చారని మాత్రం చెప్పగలను ఎందుకు ఆయన నిన్ను ఇక్కడకు రప్పించిందీ నాకు తెలియదు"

"మా నాయనా?" అంది లీల

"అవును నిన్న ఎవర్నో పెళ్ళి చేసుకొనడానికి నువ్వు ఏర్పాట్లు చేసుకొన్నావని మీ నాయనకు తెలిసింది ఆయనకు ఈ సంబంధం సుతరామూ

ఇష్టంలేదట. కనకనే ఈ వివాహం జరక్కుండా చెయ్యాలని ఆయన సంకల్పించుకొన్నారు."

"ఊహు! నేను నమ్మను. నేను రామారావును పెళ్ళి చేసుకొంటున్నట్లు గాని, అసలు పెళ్ళి చేసుకొనే ఉద్దేశంతో వున్నట్లుగాని ఆయనకు తెలియనే తెలియదు."

"ఎలాగో ఆయన చెవిని ఈ వార్త పడ్డ మాట నిజం తనతో సంప్రదించకుండా నువ్వు ఈ వివాహ ప్రయత్నం చేశావనే ఆయన నిప్పులు కక్కుతున్నారు."

"ఎందుకు నాయన కంత కోపం. రామారావు అన్నివిధాల అపురూపమైన వాడు చదువుంది బి. ఏ. ప్యాసైనాడు. రూపం వుంది ఉద్యోగం వుంది పైగా ఇద్దరం ఒకరి నొకరం గాఢంగా ప్రేమించుకొన్నాం అయితే భాగ్యవంతుల కుటుంబంలో పుట్టలేదనా ఆయన సందేహం?"

రామారావంటే ఆయనకేమీ కోపం లేదు తన సమాజంలో అతడు అన్ని విధాల అనుకూలుడైనవాడే అంటాడు ఆయన."

"ఆ! తన సమాజం అనడంలోనే వుంది చిక్కు మా నాయనవన్నీ పూర్వకాలపు బుద్ధులు లక్షలు సంపాదించాడే గాని బుద్ధి మారలేదు కాలం ముందుకు పరిగెడుతున్నా, ఆయన ఇంకా వెనకనే వుండిపోతున్నాడు."

"అదికాదు తల్లి నువ్వు ఆయన స్వభావాన్ని సరిగ్గా గ్రహించి వుండలేదేమో, నువ్వంటే ఆయనకు అమితమైన ప్రేమ. నీకు అసలుపెద్దచదువుచెప్పించి, పెద్ద ఉద్యోగస్థునికిచ్చి పెళ్ళిచెయ్యాలనుకొన్నాడు నువ్వు ఈ విధంగా ఆయనతో విరోధపడి, వేరుండకపోయినట్టు అయితే ఆయనమాట శిరసావహించివుంటే..."

"ఆయనా నేను ఎప్పుడూ విరోధపడలేదు. ఇప్పటికి నేను ఆయనను వెలితిగా చూడలేదు. నాకు నాయన పట్లగల ప్రేమ ఏమీ తగ్గలేదు టైపిస్టుగా పనిచెయ్యడానికి వచ్చిన పిల్లను దగ్గరకు తీసుకొని ఉంపుడుకత్తెగా చేసుకుని ఆ యింటిలోనే కాపరం పెడితే నేను చూచి సంహించలేకపోయాను ఎవరో క్రైస్తవ మతస్థురాలైన యువతిని నేను ఏవిధంగా 'పిన్నీ' 'పిన్నీ' అని పిలవగలనా అని సంశయించే బయటకు చక్కావచ్చాను."

"అవి చాలా పెద్దమాటలు తెలిసీ తెలియని మాటలుకూడా నిజం తెలుసుకోనిదే అలాంటివనకూడదు."

"నేనేం చిన్నదాన్నా చితకదాన్నా? 20 ఏళ్ళున్నై నా కళ్ళ ఎదుట నా తల్లి మసలిన ఇంట్లో దురంతపు పనులు జరుగుతూవుంటే నేనెలా కళ్ళు మూసుకొని కూర్చోగలను? నిజం అబద్ధం

గ్రహించలేనంత అమాయకురాలినా? నేను వెళ్ళి వేరే వున్నానని నాయన కోపం?"

"నువ్వు వేరే వున్నావని కూడా ఆయనకు కష్టం తోచలేదు"

"నేను వాకిదళంలో చేరానని గాని కోపమా?"

"అదికూడ ఆయనకు అయిష్టం లేదు. దేశం విడిచి వెళ్ళిపోయినపుడు మాత్రం ఆయన చాలా ఖేదపడ్డాడు"

"సరి దానికేంగాని నా మాట ఏమిటి? మా నాయనకు నా పెళ్ళి అంటే ఇష్టంలేదు. సరే. నాకు ఇక్కడ ఈ నిర్బంధం దేనికి?"

"అఁ! అదే నేను చెప్పదలచు కొన్నాను: నీవు ఆ పిల్లవాణ్ణి పెళ్ళిచేసు కోవడం ఆయనకు ఇష్టంలేదు. నీమీద ఆయనకు ఇంకా బాధ్యతవుంది కనక ఆ వివాహాన్ని ఆపడానికే నిశ్చయించు కున్నాడు"

"ఎల్లా ఆపగలడని? నేనేం మైన రునా? నాకు 20 ఏళ్ళున్నాయి"

"అదే పొరపాటు ఇదిగో నీవు పుట్టిన తేదీ చూపించే సర్టిఫికెట్, నువ్వు 1927 సెప్టెంబర్ 12 వ తేదీని జన్మిం చావు దీనిబట్టి నీకు ఇంకా 18 ఏళ్ళు దాటలేదని రుజువవుతుంది" అని లాయరు ఆ కాగితాన్ని ఆమెకు అందిం చాడు. అది చూడగానే ఆమె కొంచెం విభ్రాంతిపొందింది

"ఈ సొదకేంగాని అసలు సంగతి చెప్పండి"

"చెప్పడాని కేముంది పెళ్ళి ప్రయ త్నాలు అన్నీ జరిగిపోయినవని-రిజి ష్ట్రార్ ఆఫీసులో ఇక సంతకం చెయ్య డమే తరవాయి అనీ మీ తండ్రికి తెలి సింది ఇక నిన్ను బతిమాలి-నచ్చ చెప్పి మాన్పించడం అసంభవమను కున్నాడు. కోర్టుకు అర్జీ పెట్టి ఇంజక్షన్ ఆర్డర్ జారీచేయించడానికి వ్యవధి లేదాయే పోనీ పోలీసులతో చెప్పి చర్య తీసుకుందామంటే అవతల - పెళ్ళి కుమారుని కుటుంబంవారికి అనవసరంగా చికాకు కలగడం - ఈ విషయాలన్నీ పత్రికల కెక్కితే నీకూ అతనికీ- అందరికి తలవంపులు సంభవించవచ్చు నని భయపడే ఇద్దరు ముగ్గురు పోగరు బోతులకు డబ్బిచ్చి నిన్ను ఇక్కడకు తీసుకువచ్చి నిర్బంధంలో వుంచమన్నాడు అయితే నువ్వు ఎక్కిన టాక్సీ డ్రైవరు ఎవరు? మీ నాయనదే నియోగించబడిన వాడే. కనకనే సాల్టుకోటార్స్ దగ్గరకు రాగానే ఇంజన్ పాడైపోయిందనే వంకతో కారు ఆపుచేశాడు. వెనకనుంచి వచ్చి, చిరిగిపోయిన విండ్ స్క్రీన్ గుండా క్లోరోఫారం చల్లిన జేబురుమాలు నీకు వాసనచూపాడు దౌర్జన్యంగా"

"అయితే ఈ నిర్బంధం నాకుఎన్నా ళ్ళని? ఈ సంగతి రామారావుతెలుసా?"

"తెలియదు తెలిసి మాత్రం

ఏంచెయ్యగలడు? సీతండ్రిడబ్బుముందు! పలుకుపడి ముందు అతని ప్రతిఘటన ఏం చెల్లుతుంది, నీ వెర్రిగాని" అంటూ అతడు లేచాడు

"నమ్మను ఇదేమో మోసంలా వుంది మా నాయన ఎప్పటికీ నన్ను నిర్బంధించ మనడు ఒక్క క్షణం వుండను రామం! రామం!" అంటూ లీల వెర్రికేకవేసి, మంచంమీదనే పడిపోయింది

నర్సువచ్చి ముఖంపై నీళ్ళుచల్లి ఉప చారంచేసింది లీలకళ్ళుతెరిచి చూసింది తలుపుకుబయట గొళ్ళెం తగిలిస్తున్న ధ్వని అయింది నర్సుకూడా బయటకు వెళ్ళింది

బయట వరండాలో కంపౌండర్ నిలబడివున్నాడు

"హల్లో! మిస్టర్! ఏమిటీ గందర గోళం ఆపిల్లని ఇక్కడ ఎందుకు నిర్బం ధంలో వుంచారు? డాక్టర్ సాబ్ ఊళ్ళో లేదుకాని వుంటే మామీద చాలా కోపం చేసి వుండేవాడు. ఎవరీఅమ్మాయి? ఇదంతా ఏమో కుంభకోణంలా గుంది"

"కుంభకోణంలేదు తంజావూరు లేదు. డాక్టర్ నాకు బాగా తెలిసిన స్నేహితుడు జబ్బుగా వుందిగనకనే ఆ పిల్లని ఇక్కడకు తీసుకొచ్చాం ఇలా చూడూ నీతోను నర్సుతోను ఒక్క విషయం చెబుతాను అది పరమ రహస్యం ఎక్కడయినా వెల్లడించారంటే మీ కొంప మునిగిపోతుంది మహావుంటే మూడురోజులు వుంటుంది. ఆఅమ్మాయి. ఇదంతా ఓ పెద్ద నాటకం ఆ అమ్మాయి ఎవరో ఒక కుర్రాణ్ణి ప్రేమించి పెళ్ళి చేసుకోడానికి తయారయింది ఆ పెళ్ళి అంటే తండ్రికి ఇష్టంలేదు తండ్రి లక్షాధి కారి ఎలాగైనా ఓ పాతికవేలు గుంజా లని అమె ఊహ ఆఊహతోనే ఈ నాటకం ఆడుతోంది"

"పెళ్ళికి వెళుతున్న వధువు అంత ర్ధానం అని పత్రికల్లోపడింది చూశారా ఆపిల్లే ఈ పిల్ల తండ్రికూడా ఇదితెలిసి తన కొమార్తె ఏమైపోయిందో తాను పెళ్లికి ఒప్పుననడంవల్ల ఏనదిలోనో, సముద్రములోనో పడి చనిపోయిందేమో అని ఆత్రపడడం సహజంగదా, అలాం టప్పుడు అకస్మాత్తుగా ఎవరో టెలి ఫోన్‌లో పిలిచి నీకూతురు మా దగ్గర వుంది. ఆమె కావాలంటే 20 వేల రూపా యలు తీసుకొని ఒక్కడవూ ఫలానా చోటికిరా. లేకపోతే పోలీసులను తీసుక వస్తావా? నీ కుమార్తె ప్రాణాలతో నీకు తిరిగి దక్కదు సుమా అని బెదిరిస్తాడు ఏదో అలాగే నాటకమాడి ఓ ఇరవై పాతికవేలు చేక్కించు కోవడానికి ఇది ఎత్తు"

"బెదిరించి డబ్బు లాగడానికి యత్నించడం నేరంకాదూ?" అన్నాడు కంపౌండరు

"తండ్రికి, కూతురుకు మధ్య నేర మేమిటి? ఈ తతంగంలో సాయపడ

శమే మనవంతు. మీశ్రమ ఊరికేపోదు మూడురోజులు మీరు ఓపికపట్టి, ఈ నాటకం ఏమీ మీకు తెలియనట్లే నటించండి చెరో అయిదువందల రూపాయలు ముట్టచెపుతా ముందు ఇదిగో చెరో వంద తీసుకొండి" అని రెండు వందల రూపాయల నోట్లు ఇవ్వబోయాడు కాంపౌండరు కొంచెం సందేహించాడుగాని నర్సు వెంటనే ఆ నోట్లు అందుకుంది

"ఇదంతా ఆ అమ్మాయి తెలిసిఆడుతున్న నాటకమైతే-మత్తుమందు ఇవ్వడం ఈ కేకలు-గంద్రగోళం ఎందుకు? చడీ చప్పుడు కాకుండా ఊరుకుని తండ్రి దగ్గరనుంచి ఆ పైకం రాబట్టుకో కూడదూ!" అని కాంపౌండరు అడిగాడు

"నిజమే కాని దానికి చాలా గొడవ వుంది అది తీరికగా చెప్పాలి, మీరు ఊరుకోండి ఇదంతా మీ కంట్లో తాను కారంచల్లుతున్నాననే ఆమెను అనుకో నివ్వండి మీకు నష్టం ఏమీలేదు గదా" అని శ్రీనివాసన్ చక్కాపోయాడు.

"అబ్బ! కంట్లో కారం చల్లగలదేం!" అనుకొని వందరూపాయలు కాంపౌండర్ చేతిలో పెట్టి, ఓ చిన్న మందహాసంచేసి చరచర లోపలకు చక్కా పోయింది నర్సు

*   *   *

ప్రయివేట్ డిటెక్టివ్ నరేంద్రలాల్ మెహతా తన కన్సల్టింగ్ రూంప్రక్కనేవున్న డ్రెస్సింగ్‌రూంలో కూర్చుని, తల దువ్వుకుంటూ నౌకరు తెచ్చిన విజిటింగ్ కార్డును చూశాడు

వి జి పాల్ అండు కో లిమిటెడ్, మద్రాస్

షిప్పింగ్ ఏజంట్స్. కంట్రాక్టర్స్ అండ్ ఇంజనీర్స్.

మేనేజర్ ఆర్ ఎస్ వేణునాథ్,

కార్డునుబట్టి ఇది ఏదో వర్తకానికి సంబంధించిన చోరీనేరమై వుంటుందనుకొన్నాడు నరేంద్రలాల్ వర్తకుల గిడ్డంగులనుంచో. షాపులనుంచో బట్టల బేళ్ళు మాయమైనవనో,లేక బిల్లుకలెక్టర్ ఓ ఇరవై బిల్లులు అమాంతంగా వసూలు చేసి పరారి అయ్యాడనో - ఇలాంటిదే అయి వుండాలనుకున్నాడు ఇటువంటి వర్తకం బాపతుచోరీలంటే అతనికి కొత్తిగా కిట్టదు

అతడు అమెరికాలో "డిటెక్టివుగా శిక్షణపొందాడు అతని జన్మస్థానం బొంబాయి అత్తగారు మొదట్లో బొంబాయిలోనే వుండేవారు కాని ఆ తర్వాత మదరాసుకు వచ్చి నగలవ్యాపారంలో స్థిరపడిపోయారు ఒక్కర్తే పిల్ల కావడం మూలాన అల్లుణ్ణికూడా తన దగ్గరనే అట్టే పెట్టుకున్నారు

రెండు మూడు కూనీకేసులలో,అయిదారు పెద్ద చోరీకేసులలో పనిచేసి నరేంద్రలాల్ పెద్ద పేరు సంపాదించాడు

పోలీసు అధికారుల మన్ననల నందు కున్నాడు కూడా

విజిటింగ్ కార్డును జేబులో వేసుకొని నరేంద్రలాలు కిటికీకున్న ఒక చిన్న మీటను నొక్కాడు. వెంటనే ఒకచోట రెండంగుళాల కైనా రంగుల రంధ్రం ఏర్పడింది ఆ రంధ్రంలోనుంచి కన్స ల్టింగ్ రూంలో కూర్చున్న ఆ వ్యక్తిని పరికించి చూశాడు అలా చూడ్డంవల్ల ఒక్కొకపుడు కొంత ప్రయోజనం వుంటుందని అతనికి తెలుసు ఆ వచ్చి వ్యక్తి ముఖవైఖరిలో ఆత్రం, ఉద్రేకం ఆందోళన, ప్రతిబింబిస్తూ వుండడం కద్దు

నరేంద్రలాల్ ఒకసారి టెలిఫోన్ డైరెక్టరీ పుటలు తిరగవేసి పి జి.పాల్ లిమిటెడ్‌వారి చిరునామా 16, సెకండ్ లైన్ బీచ్ అని చూసి, తర్వాత కన్స ల్టింగ్ రూంలోకి వెళ్ళి "గుడ్‌మార్నింగ్ మిస్టర్ వేణునాథ్! ఇలా వచ్చి కూర్చోండి" అని తన టేబుల్‌కు దగ్గ రగా వున్న కుర్చీచూపాడు

అతడు కూర్చుని "నేను పి. జి పాల్ కంపెనీలో మేనేజరుగా వుంటు న్నాను కంపెనీపేరు మీరు వినే వుంటారు ఆఫీసు సెకండ్‌లైన్ బీచ్‌లో వుంది. ఒక ఫాక్టరీ తిరువత్తూ రులో నడుపుతున్నాం ఇంకా మధుర, కోయంబత్తూర్లలో కొన్ని మిల్లుకు మానేజింగ్ ఏజన్సీకూడా వుంది" అన్నాడు

"ఏదైనా వర్తక విషయికమైన చోరీనిగురించి మాట్లాడటానికి వచ్చారా?"

"లేదు, చాలా అంతరంగికమైన విషయం. అయితే ఒక కోర్కె. మీరు అపోహపడవద్దు అని. ఇది కేవలం నాకు సంబంధించినది కాదు. మరొకరి విషయం అయితే పరిస్థితులనుబట్టి నేను కొంతవరకు జోక్యం కలిగించు కోవడం అవసరమౌతున్నది ముఖ్యంగా స్నేహధర్మాన్ని పురస్కరించుకొనే నేను ఈ విధంగా..."

"అసలు విషయం చెప్పండి"

"ఇది నా యజమాని గోపాలరావు నాయుడుకు సంబంధించిన విషయం. ఆయన బాగా డబ్బున్నవాడు. పది పదిహేను కంపెనీలను జయప్రదంగా నడుపుతున్న వ్యవహర్త నేను ఆరేళ్ల నుంచి ఆయనదగ్గర మేనేజర్‌గా వున్నాను వ్యాపారంలో నాపై ఆయన వుంచిన బాధ్యతా విశ్వాసాలనుబట్టి మా ఇద్దరిమధ్య అంతరంగికమైన స్నేహం ఏర్పడింది ఆయన చివరకు ఏ విషయంలోను-ఎంత వ్యక్తిగతమైన దైనా నాతో సంప్రదించకుండా ఇంత వరకు స్వయంగా వ్యవహరించిన పాపాన పోలేదు

"ఆయనకు సంబంధించిన విషయ మిది ఆయన ఇప్పుడు గొప్ప

చిక్కులో పడ్డాడని నాకు తెలిసి, ఏ విధంగా ఆయనను గట్టెక్కించగలనా అనే తాపత్రయంతోనే మీ సలహాను కోరడానికి వచ్చాను, నిజానికి నేను తన వ్యవహారంలో జోక్యం కలిగించు కుంటున్నట్లుగాని ఆయనకు తెలిస్తే ఆశ్చర్యపడక మానడు"

"మీ జోక్యం ఆయనకు ఇష్టం కాదంటారా ?"

"ఇష్టం సంగతి అలా వుంచండి. అసలు అంగీకరించడు పైగా మనస్సులో చాలా మధనపడతాడుకూడా."

"ఎందుకని ?"

"అదే చెబుతాను మీరు ఈ మధ్య పత్రికలలో 'తప్పిపోయిన పీటలమీది పెళ్ళి వధువు అంతర్ధానం వరునికి తీరని ఆశాభంగం అంటూ ప్రకటించ బడిన వార్తలు చదివారా ? ఇదిగో చూడండి ఒక పేపర్‌లోనుంచి దీనిని కత్తిరించాను" అంటూ వేణునాథ్ పత్రికనుంచి తాను సేకరించిన ఒక 'కటింగ్' ఇచ్చాడు

"బాగానే వుంది" అన్నాడు నరేంద్ర లాల్ అది చదివి. ఇంతలో డిటెక్టివ్ అసిస్టెంట్ గిరీశ్ వచ్చాడు

గిరీశ్‌ను పిలిచి "ఇదిగో ! చదువు. నీలాటి బ్రహ్మచారులందరికీ ఇది ఖబడ్దార్ పరాక్" అన్నాడు నరేంద్రలాల్

"ఈ వర్తమానం కారణ గానే నా యజమానికి ఆందోళన కలిగింది."

"ఈ సంఘటనకు, మీ యజమానికి ఏమిటి సంబంధం ?"

"అదేమిటండీ, ఆయన కూతురే ఆ పిల్ల"

'ఓహో ! అలాగా !"

"ఇప్పుడు ఆ పిల్లే కనిపించకుండా పోయింది "

'ఆ అమ్మాయిని మీరు బాగా ఎరుగుదురా ?"

"ఆరేళ్ళనుంచి ఎరుగుదును, చాలా తెలివైన పిల్ల అందమయింది కూడా కాని—"

"కాని పెంకిపిల్లా ఏమి ?"

"ఇంచుమించుగా అంతే. మహా పెద్ద పట్టుదల కలది ఆ పట్టుదలే—ఆ అహంకారమే కొంతవరకు ఆ పిల్లను చెరిపిందని నా అనుమానం"

"తండ్రికి కూతురంటే అంత ఇష్టంలేదా ?"

"అయ్యో ! తగని ఇష్టం ఆ పిల్లను ఆయన పూజిస్తాడంటే నమ్మండి. అయితే ఆయనకూడా చాలా పట్టుదల గల మనిషి. తన దారికి ఎవరూ అడ్డం రాకూడదనేరకం కనకనే ఉభయుల మధ్య చిక్కు ఏర్పడింది"

"ఏమిటా చిక్కు ?"

"చిక్కంటే ఆయన దగ్గర ఒక టైపిస్టుగరల్ వుంది ఎలా అని, ఆవిడే ఆయనకు సెక్రెటరిగాకూడా వుంటోంది ఆవిడంటే నాయుడుకు కొంచెం

మక్కువ. దానినుంచే కొంతవరకు గందరగోళం పెరిగింది "

"ఓహో! ఈ గాథలో ప్రణయ రసంకూడా వుందీ? అది లేకపోతే రక్తిలేదు" అన్నాడు గిరీశ్

"ఇంతకీ ఇద్దరిమధ్య మక్కువ మాత్రమేనా? ప్రేమవ్యాసంగాలుకూడా వున్నాయా?" అని డిటెక్టివ్ అడిగాడు

"ఆ వైనం నేను చెప్పలేను లీల మాత్రం ఈ సందర్భంలో తండ్రిని ఎదిరించింది ఇంటిలోనుంచి బయటకు వెళ్లిపోయింది. వేరే ఒకగది అద్దెకు తీసుకొని అక్కడ వుండసాగింది "

"ఇది జరిగింది ఈ మధ్యనేనా?"

"కాదు 1943లో వెళ్ళిపోయిన కొన్నిరోజులకే యుద్ధపు ఉద్యోగం సంపాదించింది ఆ తర్వాత ఇటలీకో మరెక్కడికో ప్రయాణం సాగించింది "

"అది తండ్రికి విచారంకలిగించ లేదూ?"

"చాలా విచారం కలిగించింది అయితే తండ్రికికూడా పట్టుదల ఎక్కువే నేమో ఎప్పుడూ తన విచారాన్ని వెలి బుచ్చలేదు "

"డబ్బేమైనా పంపేవాడా?"

"మొదట్లో పంపేవాడనుకొంటా కాని ఆమె ఆ పైకం తీసుకోనని త్రిప్పిపంపి వేసింది తండ్రి ఆమెకు ఇస్తూవుండే పాకెట్ మనీ తాలూకు ఏ రెండుమూడు వేలో దగ్గరవుండవచ్చు. రెండుమూడు వందల జీతంవస్తున్నదాయే ఇక ఇటీవల జరిగినమాట ఆమె తిరిగి మదరాసుకు వచ్చింది ఆ తర్వాత పెళ్లిచేసుకొన డానికి సిద్ధపడిందని తండ్రికి తెలిసింది "

"తండ్రికి కోపం వచ్చిందా?"

'ఆహా! నేనే తండ్రినైవుంటే అలాంటిపనికి సిద్ధపడినందుకు ఆమెను నిలువునా కొరత వేసేవాణ్ణి తను ప్రేమించినవానిని పెళ్లిచేసుకోకూడదని కాదు నా మతం తనహోదాకు-సంపదకు సాంప్రదాయానికి అనుగుణమైన సంబంధంచూచుకోక ఎవరో సామాన్యుడు యుద్ధంలోచేరి ఎలాగో జమాదార్ గిరీ సంపాదించాడని-వాణ్ణి పెళ్ళాడడానికి తయారవుతుందీ? సైన్యంలో చేర డానికిముందు అతగానికి ఉద్యోగం సద్యోగం ఏమీలేదట కుమార్తె పెళ్లి ప్రయత్నాలగురించి తండ్రికి ఎలా తెలిసిందో చెప్పలేను బహుశా వుత్తరం వ్రాసి వుండవచ్చు ఎప్పుడైతే ఈ సంగతి తెలిసిందో ఆయన కోపంతో మండిపడుతూ నాదగ్గరకు వచ్చాడు తనకు తానై స్వతంత్రించి, తనకు ఇష్టంలేని పెళ్ళి చేసుకోనే పక్షంలో ఆస్తిలో ఒక్క కానీకూడా ఆమెకు చెందరాదన్నాడు"

"తర్వాత—'

"నేను అంతకోపం కూడదన్నాను సామాన్యుణ్ణి వివాహం చేసుకోవడం లోని కష్టాలను—దారిద్ర్యం అనుభవించ

వలసివస్తే పొందవలసిన మనస్తాపాన్ని ఆందోళనను వివరిస్తూ, ఒక పుత్తరం వ్రాయమని సూచించాను. తాను ఎవరేమి చెప్పినా వినదలచుకో లేదన్నాడు చేజేతుల చేసుకున్న పనికి ప్రాయశ్చిత్తం అనుభవించవలసిందే నన్నాడు అంత కటువుగా - నిష్కర్షగా మాట్లాడిన వ్యక్తి నేను మరునాడు ఆఫీసుకు వెళ్ళేసరికి ధోరణి అంతా పూర్తిగా మార్చివేశాడు. తాను బాగా యోచించిన మీదట మనస్సు మార్చుకొన్నాననీ, ఆ కుర్రవాడు తెలివైనవాడై, తన కుమార్తె మన స్ఫూర్తిగా ప్రేమించివున్న పక్షంలో తాను అభ్యంతరం కలిగించదలచుకో లేదనీ చెప్పాడు వీలైతే అతణ్ణి విదే శాలకు పంపించి చదివిస్తానన్నాడు.''

''ఈ మార్పు మీకు ఆశ్చర్యం కలిగించలేదా ?''

''ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని కూడా కలిగించింది

''తన ఆమోదాన్ని ఆయన కుమార్తెకు తెలియజేశాడా ?''

''లేదు। పెళ్లి జరిగిన తర్వాతనే తెలియజేద్దా మనుకున్నాడు ''

''ఆ తర్వాత—''

''ఒకరోజు చాలా కులాసాగా కని పించాడు మళ్ళీ ఏమయిందోగాని ఆ సంతోషమంతా మాయమైపోయింది. ఏమో తీవ్రంగా చూసేవాడు పలకరించ డానికి—దగ్గరకు వెళ్ళడానికికూడా సందేహం కలిగేది. దిగులుగా-ఆందో ళనగా వున్నట్లు-ఏదో తీరనిబాధ ననుభ విస్తున్నట్లు తోచింది ఏమిటి చెప్మా అని ఈ విషయం ఆయన భార్యతో కదలేశా ''

''భార్య లేదుగా ?''

''ఎలా అన్న ఆ టైపిస్టు గరల్‌ను మూడునెలల క్రితం రిజిస్టర్ మ్యారేజ్ చేసుకొన్నాడు.''

''అయితే ఆమెకు మీరు ఈ సంగతి చెప్పారా ?''

''అవును. అవిడకూడా ఈ సంద ర్భంలో ఎంతో బాధపడుతూ వుంది. భర్త వైఖరి చూసి భయపడుతున్నానని చెప్పింది. భర్తను బెదిరించి ఎవరో డబ్బు లాగడానికి యత్నిస్తున్నట్లుగా అనుమానపడుతున్నా'' నంది.

''బెదిరిస్తున్నారనా ?''

''అవును, ఎవరో రాత్రివేళ తన భర్తను ఫోన్‌లో పిలిచారనీ, ఆ పిలిచిన వారితో మాట్లాడగానే ముఖం వివర్ణమై పోయిందనీ ఆమె అంది మరునాటి ఉదయం ఆయన ఆలస్యంగా లేచాడట. ఒంట్లో బాగాలేదని, ఆఫీసుకు తాను వెళ్ళలేననీ అన్నాడట తర్వాత తన గదిలో కూర్చుని ఏదో పత్రిక చదువు కుంటూ వుండగా తాను వెళ్ళితే, ఆ పత్రికను దాచివేశాడట ఆయన నిద్ర పోతున్న సమయంలో మెల్లగా డ్రాయర్

లోని పత్రికతీసి, చూడగా ఈ వార్త కనిపించిందని అంది''

"తన కుమార్తెను ఎవరో ఎత్తుక పోయారని నాయుడుకు మొదట తెలిసినది ఈ పత్రిక చూసినప్పుడేనా ?"

"టెలిఫోన్‌లో పిలిచినప్పుడే ఈ విషయం ఆయనకు తెలిసివుండాలని భార్య అనుమానం. టెలిఫోన్ పిలుపు వచ్చిననాడు గాక మరునాడు ఉదయం పోస్టులో వచ్చిందట ఈ పత్రిక"

"పత్రిక పేరు ?"

"సండేన్యూస్-ఇంగ్లీషు వారపత్రిక.'

''కూతురు అకస్మాత్తుగా అంతర్ధానమైనట్లు తనకు తెలిస్తే అది భార్యకు ఎందుకు చెప్పాడు కాదంటారు ?"

టెలిఫోన్‌లో ఎవరో బెదిరించారు కనకనే ఈ వార్తను చెప్పడానికిగాని ఆ పత్రికను చూపించడానికిగాని ఆయన ఇష్టపడలేదని ఎలా ఉద్దేశం ఆ టెలిఫోన్ పిలుపు విన్నతర్వాత నాయుడు చాలా భయపడ్డట్లు, బాధపడుతున్నట్లు కనిపించాడని ఆమె అన్నది."

"భయపడినట్లు కనిపించాడేం ?" అని ప్రశ్నించాడు నరేంద్రలాలు.

"అవునట తన కుమార్తెకు ఏం అపాయం సంభవిస్తుందోనని ఆయన భయపడి వుండాలి. తనభార్యతో చెప్పడానికికూడా అందుకనే తటపటాయించి వుంటాడు ఆయన"

"మీ ఉద్దేశం ఆ అమ్మాయిని ఎత్తుకపోయినవారు ఇంత మొత్తం ఇస్తేనే వదిలిపెడతాం అని బెదిరించి వుంటారనా ?"

"నేనేమీ చెప్పలేను ఆవిడకు తట్టిన అభిప్రాయాలనే నేను తిరిగి మీతో చెబుతున్నా."

''ఆవిడ చెప్పిన మాటలుకూడా ఆ అభిప్రాయాన్నే సూచిస్తున్నవి ఎవరైనా దొంగలుగానీ, ఏదైనా ముఠాగాని ఆ పిల్లనెత్తుకపోయి వుంటారంటుందా ఆవిడ?"

''ఏం అల్లాంటివి జరగటంలేదంటారా నరేంద్రబాబూ ?'

జరుగుతున్నాయి లెండి పోనీ, 'మరెవరైనా ఆమెను ప్రేమించి వున్నారా ?' అని అడిగాడు గిరీశ్

"అయినా పెళ్ళి యిక పదినిమిషాలకు జరుగుతుందనగా ఎత్తుక పోవడం విచిత్రమే" అన్నాడు నరేంద్రలాల్

"ఇక చెయ్యవలసిన దేమి ?"టని గిరీశుడు ప్రశ్నించగా ''అది తెలిసికొనడానికేగా నేను ఇక్కడకు వచ్చింది'' అన్నాడు వేణునాథ్

"అయితే మీరు శ్రీమతి సలహా మీదనే నన్ను చూడ్డానికి వచ్చారా ?" అని డిటెక్టివ్ అడిగాడు.

''లేదు లేదు ఆమె నా సలహా కోరితే నేను ఆలోచించి చెబుతానని మీ దగ్గరికి వచ్చాను."

"ఎవరో ఇప్పుడు తన్ను బెదిరిస్తు

న్నారని గోపాలరావు పోనీ పోలీసులకైనా రిపోర్టు చేశాడా ?"

"లేదు బహుశా వాళ్లు కోరిన మొత్తం ఇచ్చి, ఏ అల్లరి లేకుండా చేసుకుందామనే అనుకొంటున్నట్లు తోస్తుంది ఈ విషయం పైకి పొక్కి తన పేరు చెడడం ఆయన కిష్టంలేదని నా మతం"

"పోనీ, 'ఎలా' అయినా పోలీసులకు రిపోర్టు చెయ్యవచ్చునే ! భర్త మతిపోయినట్లు బాధపడుతూ, కొన్ని వేల రూపాయలను గంగపాలు చేస్తూవుంటే చూస్తూ ఊరుకొంటుందా ?"

"ఆవిడకూడా అపకీర్తి భయమే పట్టుకుంది పైగా లీలకూడా క్రిమినల్‌గా కేసులో ఇరుక్కోవడం ఎందుకని ఆమె సందేహం"

"లీల ఎట్లా ఇరుక్కుంటుంది ?"

"ఆమెను ఎవరో జమాదార్ పెళ్లాడతా నన్నాడు కాదూ ?"

"నాకేమీ అర్థంకావటంలేదు మీరనేది"

"అతడేగా ఇప్పుడు గోపాలరావును బెదిరించి డబ్బులాగజూస్తున్నది ?"

'అయితే లీలే తన తండ్రిని అలా బెదిరిస్తున్నదనా మీ అభిప్రాయం ."

"నా అభిప్రాయం కాదు ఎలా అభిప్రాయం నిన్నరాత్రి ఆవిడ చెప్పిన దానినిబట్టి, పెళ్ళికుమార్తె మాయం కావడం_టెలిఫోన్‌లో పిలుపురావడం- ఈ తంతు అంతా కపటనాటకమే అని స్ఫురిస్తుంది ఇలాచేసి, తండ్రికి భయభ్రాంతులు కలిగించిన తర్వాత గాని డబ్బు అడిగితే తప్పక ఇస్తాడని వాళ ఉద్దేశమై వుంటుంది లీల ఆమె ప్రియుడు కాకపోతే ఇక నాయుణ్ణి బెదిరించేవార ఎవరున్నారు చెప్పండి"

"ఇది వధూవరు లిద్దరు ఏకమై చేస్తున్న కుట్రే అని మీరుకూడా నమ్ముతారా ?"

"నాకుకూడా అదే అనుమానం కాబూ ! ఇద్దరూ డబ్బుకు చిక్కుపడుదూ వుండవచ్చు ఇంతకంటె వారికి తండ్రినుంచి డబ్బు లాగడానికి మరో ఉపాయం ఏదీ తోచకపోయి వుండవచ్చునుకూడా"

"తండ్రి పంపిన ఎల వెన్నును అభిజాత్యం కొద్దీ తృణీకరించి, సైన్యం ఉద్యోగం జీతంమీదనే ఆధారపడిన పౌరుషవంతురాలు ఇంత నీచత్వానికి ఒడబడుతుందంటే నాకు నమ్మకం కలగటంలేదు ఆ జమాదారైనా చదువుకొన్నవాడై వుండాలి అతగాడు అంత దురాశాపరుడై వుంటే లీల మాత్రం ఎలా ప్రేమించగలుగుతుంది ?"

"ప్రేమ గ్రుడ్డిది కాదూ ?" అన్నాడు గిరీశ్

"కావాలంటే తండ్రి ఎంత డబ్బయినా ఇస్తాడు. నేను అతణ్ణేగాని పెళ్ళి చేసుకోను, నీ ఇష్టాయిష్టాలతో నాకు పనిలేదు అని నిష్కర్షంగా



చెప్పినా అతడు కాదనలేడు. అలాం టప్పుడు తాను చేసేపని చట్టానికి వ్యతిరేకమని, ప్రమాదకరమని తెలుసుకోగలిగి వుండికూడా ఆవిల్ల ఇంత కపట నాటకం ఎందు కాడాలని ?''

"మీ రన్నది సమంజసంగానే వుంది గాని లీల ప్రకృతిలో కొన్ని విలక్షణాలు వున్నాయనీ, కాగా ఆ విలక్షణాల వల్లనే ఇలా చెయ్యడం సంభవమనీ ఎలా భావం."

"జమాదారు మిత్రుని ప్రోద్బలమే కారణమని ఒకసారి, లీల స్వభావంలోని వైరుధ్యం కారణమని ఒకసారీ ఎలా అనడం చిత్రంగా— విభిన్నంగా కనిపించడం లేదూ ?"

"ఆ మాటకూడా ఆమెను అడిగాను, ఈవిధంగా నాటకమాడితే తండ్రి కోపం చల్లారగలదని లీల ఊహించి వుండ వచ్చునంటుంది ఆవిడ "

"మరోమాట ఇందాక మీదు చూపించిన పత్రిక కటింగ్ గోపాలవావు నాయుడు దగ్గరవున్న పత్రికలోని దేనా ?"

"కాదు. దీన్ని నేను ఏజంటు దగ్గరికి వెళ్ళి కొన్నపత్రికనుంచి. సేకరించాను."

"ఇప్పుడు నాయుడు ఎక్కడ వున్నాడు ?"

"మధురలో, అక్కడ ఆయనకు కొన్ని బంగళా లున్నాయి. రెండు

మూడు బంగళాలను అద్దెకిచ్చాడు ఒక పెద్ద బంగళా మాత్రం తనకోసమని అట్టే పెట్టుకొన్నాడు. అది పెద్ద తోటలో వుంది ఆ తోట నానుకొనే ఒక చెరువు కూడా వుంది. అక్కడకు వెళ్ళి నాలుగు రోజులు విశ్రాంతి తీసుకుంటానని చెప్పాడట ''

''భార్యకూడా వెళ్లలేదూ ?''

"ఉహుఁ! రమ్మనలేదట కారులో చక్కా పోయాడట. రమ్మనకుండా వెళితే కేకలు వేస్తాడేమో అని ఇక్కడే వుండిపోయింది "

"పోనీ, మీ అమ్మాయే ఇలా బెదిరిస్తూ వుండవచ్చునని అయినా ఆమె భర్తకు సూచించిందా ?''

"అలా సూచిస్తే నమ్మక, తన కూతురంటే కిట్టక ఇలాంటివి కల్పిస్తున్నావని ఎగిరిపడతాడేమో అని సందేహించింది చివరకు ఈ సంఘటనల మూలంగా భర్త ఆరోగ్యం మరీ ఎక్కువగా క్షీణిస్తుందేమోనని ఆదుర్దాపడుతున్నది ''

"సరేకాని ఆయన మధురలోవున్న ఇల్లు ఎక్కడవుందో సైనం చెప్పండి "

"తెప్పకుళం ప్రక్కనే వుంది 'గోకుల్' అని ఆ బంగాళగేటు దగ్గర సిమెంట్ గోడపై విలాసం వుంటుంది. 'మాధవి భవన్' అనే హోటల్ ఒకటి ఆయన బంగాళాకు ఒకటి రెండుమైళ్ళ దూరంలో వుంటుంది. ఆ హోటల్ దగ్గరకువెళ్ళి ఎవరినడిగినా చెబుతారు "

"సరే ఈ కేసులో నన్ను పని చెయ్యమంటారు కదూ ? తప్పిపోయిన పెళ్ళికూతురును - జమాదార్‌ను కనిపెట్టి వప్పగించమంటారా ?"

"అవన్నీ మీకే తెలియాలి ఈ సందర్భంలో అవసరమైన పరిశోధన చెయ్యండి. మీ ఫీజు ఎంతో తీసుకోండి. ముందుగా ఖర్చులకు ఇది దగ్గర వుంచండి." అని వేణునాధ్ మూడు వందరూపాయల నోట్లు ఇచ్చి, లేచాడు.

"అయితే నేను ఈ కేసులో పని చేస్తున్నట్లు మీరు ఎలాతో చెబుతారా?"

"ఉహుఁ ! ఆవిడకి తెలియనీయవద్దు. ఈ రహస్యం ప్రస్తుతం మన ఇద్దరి మధ్యనే వుండనీయండి."

"మీరు ఏదో సంహో చెబుతారనే ఆవిడ మీతో ఈ గాధ అంతా చెబితే మీరు ఏమీ చెప్పకుండా ఊరుకుంటారా?"

"ఇంకా ఆలోచన తెగలేదంటాను."

"ఆల్‌రైట్ కేసులో పనిచెయ్యడానికి నేను వొప్పుకొన్నాను అయితే మిస్టర్ వేణునాధ్ ! మీ స్వస్థలం మదరాసేనా?"

"కాదు తిరుచినాపల్లి ఇక్కడకు నేను పొట్టపోసుకోడానికే వచ్చాను బాబూ."

వేణునాధ్ వెళ్ళిపోయాడు. డిటెక్టివ్ గిరిశ్‌నుచూసి "భాయీ ! మళ్ళీ చేతి

నిండా పనితగిలింది హుషార్'' అన్నాడు.

* * *

డిటెక్టివ్ నరేంద్రలాల్ మెహతా ఏ కేసులో అయినా పనిచెయ్యడానికి పూను కొంటే ఒక క్రమబద్ధవిధానాన్ని అనుస రిస్తాడు అంతేకాని అమాంతంగా తనకు తానై ఒక్కసారి సంరంభం చెయ్యడు కొన్ని సమయాల్లో దొంగలే అతణ్ణి తప్పుదారిని పట్టించి కళ్ళలో కారంచల్ల డానికి యత్నిస్తూవుంటారు కొన్ని సందర్భాలలో కేసులో పనిచెయ్యమని అడగడానికి వచ్చినవారే హంతకులుగా పరిణమిస్తారు. వాటివల్ల అసలు కేసులో ఎంతవరకు నిజాయితీవున్నదీ ముందు పరిశీలించి, ఆ తర్వాత పరిశోధనకు ఉపక్రమించడం అతని అలవాటు

గోపాలరావును ఎవరో బెదిరిస్తున్నా రన్న వేణునాథ్ మాటలు ఎంతవరకు సత్యమా అని అతడు యోచించాడు తన కార్యభారాన్ని ఓం ప్రథమంగా మూడు విభాగాలుచేసి, తదనుగుణంగా దర్యాప్తులు సాగించాడు తన అసిస్టెంట్ గిరీశ్‌ను మాంబళంలో పెళ్ళికొడుకు రామారావుకు సంబంధించిన దర్యాప్తును చెయ్యమన్నాడు వేణునాథ్ విషయం కనుక్కొనడానికి తాన బయలుదేరాడు మరికొన్ని వివరాలను తెలుసుకొన డానికి జయరాంను నియోగించాడు.

తాను వేణునాథ్‌ను గురించి చేసిన దర్యాప్తులో అతడు గోపాలరావు విశ్వా సాన్ని చూరగొన్న ఉద్యోగి అని బోధ పడింది పెళ్ళి కాలేదు తన పనీ, తన జీతం, తన అభివృద్ధి-ఇవే అతని లక్ష్యాలు. యుద్ధానికి ముందు ఉద్యో గంలో చేరాడు వ్యాపారం మెళకువలు తెలుసు. యుద్ధకాలంలో కాంట్రాక్టులు అవీ తీసుకువచ్చి యజమాని లాభాన్ని మరికొన్ని లక్షలతో గుణించాడు పైకి వచ్చాడు గోపాలరావు అభిమానానికి పాత్రుడు కావడం అతనితోపాటే ఉద్యో గంలో చేరిన మరి కొందరికి అసూయే కలిగిస్తున్నది

భర్తకు అంతరంగిక స్నేహితుడుగా, మేనేజరుగా వ్యవహరిస్తూ వుండటంవల్లనే భార్య ఎలాకూడా అతని సలహాను కోరి వుండవచ్చు

ఇక భార్యమాట ఎలా అందగత్తె అని విన్నాడు. కాగా తాను ప్రైవిస్టుగా కొలువులో చేరినపుడే నాయుడుడబ్బును ఆమె ప్రేమించింది మక్కువ కలిగించు కొంది ఎలాగైతేం వలలో చిక్కించు కొంది.

తాను ఏరోజునైతే దర్యాప్తుకు జయ రాంను నిరూపకుడు నరేంద్రలాల్ నియోగించాడో ఆనాడు అతడు రాలేదు ఆ మరునాడు వచ్చాడు

జయరాం తమిళసోదరుడు అయితే నేం తెలుగు, కన్నడం, హిందుస్తానీ, ఇంగ్లీష్ అన్నిభాషలూ మాట్లాడుతాడు.

వృత్తి ప్రధానంగా గుర్రప్పందేలు. ఆ తర్వాత ఎవరితోనైనా తగాయిదా పడడం, వీలైతే నాలుగు తన్నడం, తప్పితే నాలుగు తిన్నడం, ఇదే పని

ఒక ఖూనీకేసులో అన్యాయంగా ఇరుక్కున్న జయరాంను నరేంద్రలాల్ బయటకు లాక్కువచ్చాడు అప్పటి నుంచీ నరేంద్రలాల్ జయరాంకు భగవంతుడు. ఏపని చెప్పినా చేస్తాడు.

నరేంద్రలాల్ కూడా తరుచు తృణమోపణమో ముట్టచెబుతూ వుంటాడు. చూడ్డానికి చైనా దేశస్థునిలా-ప్రపంచంతో ఏమీ సంబంధంలేని నిర్వికారుడులా కనిపిస్తాడు.

జయరాం రాగానే "బాబు సాబ్! గుడ్ మార్నింగ్" అన్నాడు

"ఏం కథ జయరాం?" అన్నాడు నరేంద్రలాల్

''సమాచారం అంతా కనుక్కుంటిని సార్. గోపాలరావుకు నిండా డబ్బున్నాది. అతనంటే పనివాండ్లకు అంత పడదు నిండా మైజరంట సంబళం ఇచ్చినపుడల్లా ఏడుస్తాడంట కొంచెం ఆ భార్యే నయందా అని చెప్తారు ఆమె పొంగలికి, ఉగాదికి పనివాళ్ళకి బోనస్, బట్టలు అవీ ఇవీ నాయుడుతో పోట్లాడి ఇప్పిస్తూ వుంటుందట రెండేళ్ళనుంచి ఆమె, నాయుడు ఫ్రెండ్స్‌గా వుండారు. మూడు మాసాలుదా అయిందట మారేజీ అయి. ఆమెనుంచే కూతురు ఇల్లువిడిచి పూడ్చి ఆర్మీలోదా చేరిందంట ''

"కూతురంటే నాయుడుకు ఇష్టం లేదా?"

''ఉంది కాని ఉన్నట్లు కనిపించదంట బయటకు కూతురు పూడ్చింది మొదలు నాయుడు ముఖంలో సుఖమే కానరాదనిదా కుక్ చెప్పినాడు."

"వెళ్ళిపోయిన తర్వాత ఆ పిల్ల తిరిగి ఇంటికి వచ్చిందా?"

"లేదుసామీ ఒక్క ఉత్తరం కూడా రాయలేదటనే."

"నాయుడు ఇప్పుడు ఎక్కడ వున్నాడు.''

"మధురకు పూడ్చినాడు. అక్కడదా రెస్టు తీసుకొంటానని చెప్పి వుండాదట. మధురపోడానికి ముందు ఎవరో టెలిఫోన్‌లో పిలిచారట వంటవాడే ముందు ఫోన్‌దగ్గరకుపోయి ఆపైన నాయుణ్ణి పిలిచాడట. ఫోన్‌లో మాట్లాడి బయటకు వచ్చిందే నాయుడు నల్లంగా మాడిపోయినాడనిదా వాడు చెప్పినాడు ''

"ఫోన్‌లో పిలిచింది మగవాడో ఆడదో అడిగావా?'

"మగవాడేనంటాడు ఎవరో వేణుఅయ్యర్ గొంతులా వుందిందన్నాడు "

"నాయుడు మధురకు పోయిందెప్పుడు?"

"ఫోన్‌లో ఎవరో పిలిచినారే ఆ మరుచటిదినం.''

''భార్యకూడా పోలేదూ?''

"పోవాలనే తలిచిందట కాని నాయుడు రమ్మనకుండానే కారెక్కి పోంగానే తాను వెళితే ఏమికోపం చేస్తాడో అనిదా జంకిందట ''

"సరే, నీకు మళ్ళీ కబురుచేయగానే వచ్చి కనబడు" అని పర్స్‌నుంచి ఓ పదిరూపాయల నోటు తీసిఇచ్చాడు. ఆ నోటు జేబులో పెట్టుకుని, టేబిల్ పైనున్న టిన్నునుంచి ఓ సిగరెట్ తీసి, వెలిగించు కొని జయరాం వెళ్ళిపోయాడు జయరాం వెళ్ళిన అరగంటకల్లా గిరీశ్ వచ్చాడు."

"భాయీ! మాంబళంలోనేనా నిన్నటి నుంచీ మకాం,"

"మాంబళం-జార్జిటౌను-ఒక చోటే మిటి, సర్వాంతర్యామిలా తిరుగు తున్నాను. ఏం జరిగింది అన్నా, నిన్నటినుంచీని ''

నరేంద్రలాల్ తాను వేణునాధ్, శ్రీమతి ఎలాలను గురించి దర్యాప్తు చేసిన వివరాలన్నీ చెప్పి ఇలా అన్నాడు

''లీల కాన్వెంట్‌లో వుండి చదువు కుంటూ వుండేది. ఆ తర్వాత సెలవలకు ఇంటికివచ్చింది ఇంటిలో ప్రైవేస్టు పిల్ల 'ఎలా' తిష్టవేసుకుని, అధికారం చెలా యించడం గమనించింది ఆ ఎలా మూలంగానే తండ్రి కుమార్తెల మధ్య ఎడబాటు సంభవించింది. ఆ తర్వాత లీల వేరుంది సెంబుదాస్ వీధిలోని కార్నర్ పేలస్‌లో కాపురం పెట్టింది "

"ఇదంతా నువ్వు స్వయంగావెళ్ళి తెలుసుకొన్నావా అన్నా ''

"కొంతవరకు నా దర్యాప్తు కొంత జయరాం కృషి ''

"జయరాంనుకూడా ఈ వేటకి వుసి కొలిపావన్న మాట అయితే ఈ లీలకు ఇదివరకే ఒకసారి పెళ్ళి అయిందని జయరాం చెప్పాడా ?''

"ఆ ! ఇది రెండో పెళ్ళి ప్రయత్నమా ?"

"ఆ ! అందుకనే ఆమె రిజిష్ట్రార్ ఆఫీస్‌కు రాకుండా ఎక్కడికో పలా యనం చిత్తగించిందని ఒక వదంతి వ్యాపించింది అయితే అన్నా! నాయుడు అకస్మాత్తుగా మధుర వెళ్ళిపోయింది ఆ డబ్బుకోసం బెదిరించిన వారిని ఏమరించడానికే నంటావా ?"

"కాదు డబ్బు ఇవ్వడంకోసం బహుశా అతణ్ణి అక్కడకు రమ్మని నాయుడు చెప్పివుండాలి. అయితే ఒక చిన్న విషయం. నాయుణ్ణి టెలిఫోన్‌లో పిలిచిన వాని గొంతుధ్వని వేణునాధ్‌దిలా తట్టిం దని వంటవాడు అన్నట్లు జయరాం సూచించాడు అది అసంబద్ధంగా తోస్తున్నది.''

'కావచ్చు ఇక నేను కనుక్కున్న విశేషాలు రిజిష్ట్రార్ ఆఫీసులో వివాహ

కలాపం పూర్తిచేసుకోడానికి వస్తానని ముందు రామారావుకు ఆనాటి ఉదయం టెలిఫోన్‌లో లీల చెప్పింది కారులో బయలుదేరింది ఆ తర్వాతనే మటు మాయమయిపోయింది. ఆ పిల్ల ఉద్దేశ పూర్వకంగానే ఈ పని చేసిందని నాకు తెలిసింది. అంటే ఈ పెళ్ళి తతంగం అంతా కల్పిత నాటకమని "

"పెళ్ళికొడుకు మాటేమిటి?''

"అతడు ఏమంత గొప్పవాడు కాడు. సామాన్య కుటుంబంలోని వాడు తండ్రి ఏదో కొంత సంపాదించాడు తల్లితో కూడా మాట్లాడాను. కొడుకు పెళ్ళి తప్పిపోవడం ఆ దంపతులకు ఇద్దరికీ ఖేదం కలిగించింది ఆ పిల్ల బహు చెడ్డ దని వాళ్ళు చెప్పారు. తమ కుమారుడు బ్యాంకిలో దాచుకొన్న 2,100 రూపాయలు స్వాహా చెయ్యడానికే పెళ్ళి తంతు నడిపి దయచేసిందని – ఇదివరకు ఒక పెళ్ళి జరిగివుండడం వల్లనే ఈ పెళ్ళిని తప్పించి పారిపోయిందనీ ఏవేవో అంటున్నారు "

''బ్యాంకులో డబ్బు తీసుకుపోయిందని ఎలా చెప్పగలరు?"

"రామారావు పినతల్లి ఒకామె వుంది. పేరు కృష్ణాబాయి ఎక్కడో నర్సుగా పనిచేస్తున్నది ఆవిడ స్వయంగా వెళ్ళి కొంత ఆచూకీ తీసింది పరశువాకంలోని ఆనందభవన్ హోటల్‌కు వెళ్ళి, లీల బసచేసి వున్న గదిని వెతికి బ్యాంకి చెక్కుబుక్కు తీసి చూసింది."

''ఓహో కొంత డిటెక్టివు పనికూడా నిర్వహించిందీ? అయితే లీల పేర వుందా ఎకౌంటు?''

"లేదు, ఇద్దరి పేరా వుంది అయితే ఎవరైనా మరొకరి సంతకం లేకుండానే సొమ్ము తీసుకోవచ్చు గోఏమో! మొత్తానికి అది తీసుకొని లీల వుడాయించింది "

"ఆ! ఆగు. లీల లక్షాధికారి కూతురు. యుద్ధానికి పూర్వం పువ్వులలో పెరిగింది. అటువంటి పిల్ల రెండు వేల రూపాయలకోసం ఇంత నాటకమాడి, ఆ సైనికోద్యోగిని మోసగించి పారిపోతుందంటావా?"

"ఈమధ్య తండ్రి ఏమీ ఎలవెన్సు ఇవ్వడం లేదుగా! పైగా రిజిస్ట్రార్ ఆఫీస్ దగ్గరకు పదిన్నరకల్లా వస్తానని, రాక పెళ్ళికొడుకునీ, అతని బంధువుల్నీ గంగవెర్రులెత్తించిన పిల్ల ఇంక ఏ పని చెయ్యలేదు?"

"సరే, లీలకు ఇంతకుముందే వివాహమయిందని చెప్పడానికి రామారావు తలిదండ్రులకు వున్న ఆధారాలు ఏమిటి?"

"లీల బసచేసిన హోటల్ గదిని నర్సు కృష్ణాబాయి సోదాచేసినపుడు ఆమె సూట్‌కేసులో ఒకనోట్‌బుక్ కనిపించిందట దానిలో ఒకఅడ్రస్ దొరికింది అదే సెంబుదాస్ వీధిలోని కార్నర్

పాతెన్ది అక్కడకు వెళ్ళి దర్యాప్తు చెయ్యడం సందర్భంలో ఆమెకు అంతకు ముందే నౌకాదళంలోని ఒక ఉద్యోగితో వివాహమైనట్లు తెలిసింది ఆమె ఒక్కర్తే ఈ దర్యాప్తు కొనసాగించ లేదు రామారావు పినతల్లి కొడుకు సుందరమని ఒక యువకుడు నెల్లూరు నుంచి పెళ్ళికి వచ్చాడు అతడు లాగిన కూపీ ఇది"

"ఆఁ ! ఆగు. చదువు కాన్వెంట్‌లో పూర్తికాగానే సెలవలకు ఇంటికివచ్చి తండ్రిప్రవర్తన సరిపడక వేరేగదిలో వుంటూవచ్చిన లీల అంతలోనే ఒక నౌకాదళోద్యోగిని ప్రేమించి, తండ్రి అనుమతిలేకుండానే పెళ్ళిచేసుకుందంటే విరుద్ధంగాలేదూ ? నాకు ఈ దర్యాప్తు అంతనమ్మ దగినదిగా తోచడంలేదు తంబీ ఆ నౌకాదళోద్యోగిని పెళ్ళాడింది కనుక రామారావును పెళ్ళిచేసుకొనడానికి భయపడి పారిపోయిందనడం కూడా విశ్వసనీయంగా కనబడడంలేదు నువ్వన్నట్లు అతనిడబ్బు కాస్తా కాజేద్దామనే ఇంతనాటకమాడిందనుకుందామంటే-పెళ్ళి-రిజిస్ట్రేషన్ కర్మకాండ ఏమీలేకుండానే-తనకుఎప్పుడు అనుకూలంగా కనిపిస్తే అప్పుడు ఆ డబ్బు తానుతీసుకు పరారీ అయిపోవచ్చుగా ? లేక ఎవరో ఆ ఉద్యోగితో పెళ్ళిగిళ్ళీ లేకుండా తప్పుదారిని కలసివుంటే - ఇక ఈ పెళ్ళికి భయపడవలసిన పనేమిటి ? ఇదంతా వరుడు వధువు కలిసి ఆడిన నాటకమని-నాయుడు దగ్గర డబ్బు గుంజడానికే ఈ తంతు అంతా జరిపారనీ- ఆ డబ్బుకోసమే ఆమె ఉద్దేశపూర్వకంగా తప్పిపోయిందని అనుకోవడం అర్థంలేని విషయంగాతోస్తుంది."

"ఏమో నాకు మాంబళంలో తెలిసిన సంగతులు చెప్పాను కృష్ణాబాయి చెప్పినదంతా అబద్ధంకావచ్చు-వేణునాథ్ చెప్పినది నిజంకావచ్చు అయితే మరో విశేషం పెళ్ళికొడుకు రామారావుకూడా మాయమైనాడు"

"ఆఁ ! అదెప్పుడు ? ఆ మాట ఇంత వరకు ఎందుకు చెప్పలేదు ?"

"ఒక్కొక్కటే చెబుతూ వస్తున్నా కాదుటయ్యా. నువ్వు నన్నేమో క్రాస్ పరీక్షతో అపహాస్యం చేస్తున్నావాయె"

"ఓరి సన్యాసీ! క్రాస్ ఎగ్జామినేషన్ అపహాస్యమూ కాదు వాదం పెంచడాకీ కాదు పరిస్థితిని అన్ని దృక్పథాల్లోనూ యోచించి నిర్ణయాలు చేయగలగడానికి. రామారావు ఎప్పుడు ఏ విధంగా మాయమైనాడట ?"

"పెళ్ళికోసం సెలవుమీద కాదూ అతడు వస్తా ? సెలవు అయిపోయిందని పెళ్ళి తప్పిపోయిన రెండోరోజునే, బయలుదేరి వెళ్ళిపోయాడట. అయితే అతడు ఇంకా తనతోపాటు సెలవుమీద వచ్చినవారితో కలిసి వెళ్ళిపోతానని ఇంట్లో చెప్పివుంటాడు. అతడు వెళ్ళి

పోయిన తర్వాత ఇద్దరు గుమాస్తాలు సైన్యంలో పనిచేస్తున్నవాళ్లే అతనికోసం వచ్చారట బహుశా నూతనదంపతులు ఇప్పుడు ఒకచోటే వున్నారేమో కూడా."

"ఇప్పటికే వ్యస్తమైన హృదయంతో చికాకు పడుతున్న ముసలాయన్ను మరింత ఏడ్పించే యోచనలు చెయ్య డానికనా నీ ఉద్దేశం? సరే, నువ్వు సెంబుదాస్ వీధిలోని కార్నర్ పాలెస్‌కు వెళ్ళి లీల పెళ్ళి విషయాన్ని దర్యాప్తు చెయ్యి నేను ఇప్పుడే తిన్నగా మధుర వెళ్ళి, నాయుడుగారి పరిచయభాగ్యం కలిగించుకొంటూ ఇక ఆలస్యంచేసి ప్రయోజనంలేదు. రైలుమీద వెళ్లను కారులోనే పోయి వస్తా."

* * *

డిటెక్టివు నరేంద్రలాల్ మెహతాకారు సౌరాష్ట్రిపాఠరాల దగ్గరవున్న మాధవీ భవన్ ఎదట ఆగగానే అంతకు ముందు కునికిపాట్లుపడుతున్నహోటల్ యజమాని వైద్యనాథయ్యర్ ఉలికిపడి, వీధిలోకి వచ్చాడు. కారులోని బెడ్డింగ్, సూట్‌కేస్ తానే అందుకుని 'పయ్యా! ఇప్పుడివాడా' అని పిలిచాడు. క్లీనర్ పరుగెత్తుకురాగా వాడి నెత్తిమీద పరుపు చుట్టపెట్టి, సూట్‌కేస్ చేతికందించి, తాను గబగబ తాళపుచెవులు తీసికొని మేడమీదకువెళ్ళి వాటిని గదిలో పెట్టిం చాడు కారుషెడ్డు లేనందున హోటల్ ఆవరణలోనే ఒక ప్రక్కనున్న మఱ్ఱి చెట్టుక్రింద కారును ఆపుచేసి, నరేంద్ర లాల్ పైకివచ్చాడు.

సర్వర్ కాఫీ తెచ్చి ఇచ్చాడు అది త్రాగి అయ్యర్‌తో అతడు ఇలా అన్నాడు.

"స్నానం చెయ్యడానికి సాయం కాలం వేడినీళ్ళు పెట్టించండి నేను ఓ గంటలో క్రిందకువస్తాను అప్పుడు మాట్లాడుకుందాం"

అయ్యర్ సరేనని క్రిందకు వెళ్ళి పోయాడు. ఓగంటసేపు విశ్రమించి నరేంద్రలాల్ క్రిందకు దిగివచ్చాడు. కొడుకును డబ్బు వసూలు చెయ్యడానికి కూర్చోపెట్టి, అయ్యరు నరేంద్రలాల్ దగ్గరకువచ్చాడు ఖాళీగావున్న ఒక బల్ల దగ్గర కూర్చుని కాఫీ తెప్పించుకుని త్రాగిన తర్వాత "నేను రెండుమూడు రోజులు ఇక్కడ వుంటాను. ఇన్సురెన్సు బిజినెస్‌మీద వచ్చాను ఆరావముతం అయ్యంగారు ఊళ్లో వున్నాడేమో చూడ వలసివుంది. వెనక మద్రాసు వచ్చి నప్పుడు పదివేలకు భీమా చేస్తా నన్నాడు ఎవ్వరైనా ఒకరిద్దరు అర్గ నైజర్లనుకూడా నియమించాలి. ఏమప్పా! మీరు ఓ పైప్ తౌజన్‌కి ప్రపోజల్ ఇవ్వకూడదా?" అన్నాడు నవ్వుతూ.

"దానికేమి సార్ మీలాంటివాండ్ల దయవుంటే అభ్యంతరంలేదు. కాని ఇప్పటికే పన్నెండువేలుదాకా ఇన్సూర్

చేసివుండాను మళ్ళా ఎప్పుడో చేస్తాం. ఇప్పుడు కాదు, బిడ్డకి ఈ మాసంలోనే కల్యాణం ఒకటి పెట్టుకొన్నాం "

"పోనీ ; మీ ఫ్రెండ్స్ నెవరి నైనాపరి చయం చెయ్యండి ఎవరైనా కొత్తగా వచ్చిన వుద్యోగులుగాని, వర్తకులైనా తెలిసివుంటే చెప్పండి."

"అది బాగా వుండును సార్. నాయుణ్ణి పోయి చూడుమీ, రెండు దినాలయిందట వచ్చి, నానుదా దినాము కారియర్ మీల్స్ పింపిస్తు వుంటిని నిండా రెస్టుగా వున్నాడనిదా ఫోన్‌లో చెప్పినాడు."

"ఎవరాయన ?"

"గోపాలనాయుడు మెడ్రాస్‌లో నేదా మీరు వుండింది, తెలియదూ ? మిల్స్, కంపెనీలు చాలా వున్నాయని చెబుతారే "

"ఎక్కడ ఆయన బస ?"

"ఇందపక్క ఒదు మైలుమారం కారులోనే పోమీ. పెద్దతోట, బంగళా వుండును. ఒక బాయ్‌ని నేనుదా పంపి వుంటిని—మీల్స్ కారియర్‌తో. పైగా తోటమాలికూడా వుణ్ణు గోకుల్ ఆ బంగ్లా పేరు "

సరే చూసివస్తానని నరేంద్రలాల్ నడకమీదనే బయలుదేరాడు. అప్పటికి ఏడున్నర దాటింది బాగా చీకటి పడింది మార్గం ప్రశాంతంగా, నిర్జ నంగా వుంది ఆ మార్గంలో అక్క డక్కడ దూరంగా ఇళ్ళు వున్నాయి. రోడ్డుకు ఎడాపెడా తోటలే. గాలి చల్లగా, చక్కగా వీస్తూవుంది.

అయ్యరన్నట్లు 'గోకుల్' మైలు దూరంలో లెదు. ఇంచుమించుగా ఒకటి న్నర రెండుమైళ్ళ దూరంలో వుంది. ఒకసారి గేటుదగ్గర నిలబడి కలయ జూశాడు నరేంద్రలాల్. తోటమాలి గాని, అయ్యరు పంపిన నౌకరు కుర్ర వాడు గాని కనిపించలేదు. కుక్క లేవైనా వుంటాయేమో అనుకున్నాడు. ఎందుకైనాసరేనట అయ్యరు నడిగి తెలుసు కొనకపోతినా అని విచారించాడు

ఏమైనా సరే చూద్దాం అని గేటు తెరుచుకొని లోపలకు వెళ్ళాడు. అది బ్రహ్మాండమైన తోట, రకరకాల చెట్ల మధ్యనుంచి కంకరబాట వుంది. దాన్ని అనుసరించి ఇంచుమించుగా నూరు గజాల దూరంలోవున్న బంగళాను సమీపించాడు ఎలక్ట్రిక్ లైటు కాంతి బయటికి ప్రసరిస్తూ వుంది నాయుడు ఇంటిలోనే వుండవచ్చుననుకున్నాడు. కులాసాగా కాస్సేపు మాట్లాడి అన్ని సంగతులూ కదలవేయవచ్చునని ఆశిం చాడు వాలెట్‌లో ఇన్సూరెన్స్ కంపెనీ ప్రాస్పెక్టను, ప్రపోజల్ ఫారాలు, స్టోన్ అండ్ కాక్స్ ఇన్సూరెన్సు టేబుల్స్ పుస్తకం వున్నాయి నిజానికి అతనికి ఇన్సూరెన్సు ఏజన్సీ వుంది. కనకనే నాటకం ఆడ్డం సులభమని తలపోశాడు.

తలుపు తట్టాడు. బదులు రాలేదు. మేడమీదగాని వున్నాడేమో తలుపు తట్టిన శబ్దం వినిపించి వుండదని మరో సారి తట్టాడు. బిగ్గరగా తలుపుమీద కొడితే బాగుండదనుకొన్నాడు

మెల్లగా "గోపాలరావుజీ" అని పిలిచాడు

ఊహు ! బయటకు షికారుగాని వెళ్ళాడేమో వెళితే పైన తాళం వుండాలిగా తలుపులోపలే గడియవేసి వుందే

నరేంద్రలాల్ మెట్లుదిగి క్రిందకు వచ్చాడు నిశ్శబ్దంగా వుంది చెట్ల ఆకుల గలగల తప్ప మరేమీ ధ్వని లేదు తోటమాలి కనిపిస్తారేమోనని బంగళా వెనకభాగంవైపు బయలు దేరాడు ఒక గదిలో దీపం కనిపించింది గాజు అద్దాల కిటికీలోనుంచి లోపల ఎవరైనా వున్నారేమో అని తొంగి చూడబోయాడు

ఇంతలోనే దీపం ఆరిపోయి, గది అంధకార బంధురమైపోయింది అయినా ఎవరు మసలేదీ కనిపిస్తుందని మళ్ళా తొంగిచూశాడు ఆ అద్దంలో మరొకరి ముఖం కనిపించింది నరేంద్రలాల్ ఒక అడుగు వెనక్కు వేశాడు గుండెలు వేగంగా కొట్టుకొన్నాయి తృటికాలం యోచించాడు తన ప్రతిబింబాన్నే తాను అద్దంలో చూసి వుంటానా అని అనుకున్నాడు

"ఛీ ! నన్ను చూసి నేనే భయపడ్డానే. ఎప్పుడూ లేనిది ఇంత పిరికివాణ్ణయి పోయానేమిటి ?" అని నిందించుకున్నాడు తాను చూసింది తన ప్రతిబింబమే అయితే అంత భయపడ్డట్లుగా కనిపించిందేమిటి ఆ ముఖం ? తాను కాదు మరెవరో గదిలోనుంచి తొంగిచూడ్డం, తాను తొంగిచూడ్డం ఒక్కసారే జరిగివుంట వనుకొన్నాడు అయితే ఆ తొంగిచూచినదెవరు ?

ఇంతలోనే మరో కిటికీయో, తలుపో తెరిచి ఎవరో మెల్లగా క్రిందకు దూకిన అలికిడయింది నరేంద్రలాల్ అటువైపుకు గబగబా వెళ్ళాడు చెట్లు ఒక దానికొకటి మరిదగ్గరగా గుబురుగా పెరిగివున్నవేమో కన్ను పొడుచుకున్నా యిందేముందో కనిపించనంత చీకటిగా వుంది

"ఎవరక్కడ, ఆగండి" అన్నాడు నరేంద్రలాల్ కొంచెందూరంలో ఎవరో వ్యక్తి పరుగెత్తుతున్నట్లు తోచి, వెంటనే జేబులోని టార్చిలైట్ వేసి, తాను కూడా మరీ క్రిందకు వంగిన చెట్ల కొమ్మలను, క్రోటన్ మొక్కలను ప్రక్కకు ఒత్తిగిస్తూ పరుగెత్తసాగాడు ఒకచోట దభీమని చప్పుడయింది ఆ పరిగెడుతున్న వ్యక్తి దేనిమీదోపడి, మళ్ళాలేచి పరుగెత్త నారంభించాడు.

"ఆగండి, మాట్లాడాలి ఆగండి" అంటూనే అతడు అలా ఇంచుమించుగా



40, 50 గజాల దూరం పరుగెత్తాడు. చెట్లు అడ్డంగా వుండటంవల్ల లైటు కాంతి సరాసరి ఆ పరిగెడుతున్న వ్యక్తిపై ప్రసరించడానికి వీల్లేక పోతున్నది

ఇంతలో ప్రహరిగోడ మీదికి ఆ వ్యక్తి ఒక్క ఉదుటున ఎక్కి అవతలకు ఉరికాడు. ఆ ఉరికిన సమయంలో సరిగా టార్చిలైటు కాంతి అతనివైపే ప్రసరించబడివున్నదేమో ఆ వ్యక్తి ధరించిన ఖాకీ యూనిఫారం స్పష్టంగా కనిపించింది. అతడు సైనికుడులా కనిపించాడు.

నరేంద్రలాల్ కూడా ప్రహరిగోడ దాటి కొంతదూరం వెళ్ళి లైటువేశాడు. కాని అవతల వున్నది కూడా మరొక తోటే కావడంవల్ల అతనికేమీ కనిపించ లేదు అతడు తిరిగి ఆ గోడమీదినుంచి గోపాలరావు బంగళా ఆవరణలోకి ఉరికి వచ్చినదారినే వెనక్కు మళ్ళాడు. ఆ పరుగెత్తిన వ్యక్తి ఎందుకు పడ్డాడో ఇప్పుడు బోధపడింది. ఒకచోట ఏవో కట్టెలు గుట్టగా పడివున్నవి కొన్ని అటు ఇటు చెదిరివున్నాయి. ఆ కట్టెల మీదనే అతడు తూలిపడ్డాడు.

డిటెక్టివు మేడ వెనుక భాగానికి

వెళ్ళాడు. కిటికీ తెరిచివుంది ఆ కిటికీకి ఊచలులేవు. పూర్వకాలపు పద్ధతిలో కొయ్యతలుపులు మాత్రమే వున్నాయి. తలుపు తీసుకుండే సులభంగా పారి పోవచ్చునే - ఎందుకు కిటికీనుంచి క్రిందకు దూకాడా అని ప్రక్కనేవున్న తలుపు గెంటాడు రాలేదు తిరిగి కిటికీ దగ్గరకు వచ్చాడు మెల్లగా పైకెక్కి, లోపలకు నిశ్శబ్దంగా ఉరికాడు టార్చి లైటు ఒకసారి మీటనొక్కాడు. తలుపుకు ఇనపగడియ కనిపించింది

ఓహో ! ఇందుకా అబ్బాయి కిటికీ గుండా పలాయనం చిత్తగించాడను కున్నాడు తాను దిగిన గది ఖాళీగా వుంది

దాని ప్రక్కనే మరొక గది వుంది అది వంటిల్లులా వుంది. వంటపాత్రలు అవీ ఒక గాజు అద్దాలు అమర్చిన అలమారాలు వున్నవి తలుపుకున్న ఇనపగడియ తుప్పుపట్టిపోయివున్నట్లు కనిపించింది గడియ లాగుదామని డిటెక్టివు యావచ్ఛక్తి ఉపయోగించాడు కాని ఫలించలేదు

అంచేతనే తొందరలో అతగాడు కిటికీకి ఎగబడ్డా డనుకున్నాడు వంట గదికి వెలుపల ఒక హాలు - బహుశా భోజనశాలలా వుంది


నరేంద్రలాలు హాలులోకి వచ్చాడు. సింహద్వారం కూడా లోపల గడియ వేసి వుంది. మేడమీదికి మెట్లు కనిపిం చాయి. హాలులో మంచి ఖరీదైన సోఫాలు. కుషన్ కుర్చీలు వున్నవి. గోడలమీద చక్కని లాండ్ స్కేప్ చిత్తరువులు వున్నవి. ఒక కుషన్ చైర్ ప్రక్కన మహాగనీ టేబుల్ పైన ఒక ఫిలిప్స్ రేడియోసెట్ వుంది

ప్రక్కనే మరొక టేబుల్ పైన రైటింగ్ పాడ్, సిరాబుడ్లు, కలాలు, లెటర్ హెడ్‌లు, ఫైల్స్ సాధనసామగ్రి అంతా వుంది. కొంచెం దూరంలో ఒక బల్లపై టెలిఫోన్ వుంది.

నరేంద్రలాల్ మేడమీదికి వెళ్ళాడు రెండు గదులున్నాయి. ఒకటి పడక గదిలావుంది ఒకటి డ్రెస్సింగ్ రూంలా వుంది. డ్రెస్సింగ్ రూం తలుపుకు తాళంలేదు జేరవేయబడివుంది ఆ గదిలో కూడా సోఫాలు, కుర్చీలు వున్నాయి ఎలెక్ట్రిక్ స్విచ్ వేసి చూశాడు. రెండు అద్దాల బీరువాలు వున్నాయి. డ్రెస్సింగ్ టేబుల్ వుంది. ఆ టేబుల్ అరలలో క్షవరసామగ్రి – రేజర్, బ్లేడ్సు, సోప్ వున్నాయి

పడకగది మనోహరంగా అలం కృతమై వున్నది. ప్రక్కమీద అతడు పడుకొని వుండాలని, తొందరగా బయటకు వెళ్ళిపోయివుంటాడని తోచింది. అలా అతడు అనుకోడానికి నిదర్శనంగా ఒక విడిచిన ధోవతి మంచానికి క్రిందనే తివాచీపై పడివుంది.

అయితే నాయుడు ఎక్కడకు




వెళ్ళి వుంటాడా అని నరేంద్రలాల్ యోచించాడు. సైనికునివలెవున్న ఆ వ్యక్తి ఎవరా అని తనలో తానే ప్రశ్నించుకొన్నాడు ఏమీ స్ఫురించ లేదు. అతని కంతా నిగూఢంగా అగమ్యంగా తోచింది.

క్రిందకు దిగాడు. క్రింద గదులను వాటి తాళాలను పరిశీలించాడు తనకు ముందు దీపం కనిపించి, ఆరిపోయి, అద్దపు కిటికీనుంచి ఎవరో తొంగిచూసిన గదిని పరిశీలిద్దా మనుకొన్నాడు. ఆ గదికి తాళంలేదు. తలుపులుమాత్రం దగ్గరగా లాగబడి వున్నాయి

ఆ తలుపులు తెరిచి, స్విచ్ ఎక్కడుందో చూద్దామని టార్చిలైటువేశాడు అతనికి ఆ గదిలోని దృశ్యం చూడ గానే గుండెలు ఆదిపోయినంత పనయింది. స్విచ్ వేశాడు ఆ గదిలో కూడా సోఫాలు, కుర్చీలు, బల్లలు వున్నాయి. అది లైబ్రరి గది అయి వుండాలనుకున్నాడు. నాలుగువైపులా రాక్స్ - రాక్స్‌నిండా పుస్తకాలు, పత్రికలు ఎన్నో వున్నాయి. కుర్చీలు, బల్లలు, తిరగబడివున్నాయి. టేబుల్ మీదనుంచి క్రిందికి దొర్లి, అద్దం బ్రద్దలై పోయివున్న ఒక బిగ్ బెన్ అలారం టైంపీస్ కనిపించింది.

గది అంతా చిందరవందరగా వుంది. టేబుల్ మరో ప్రక్కకు పడిపోయి వుంది. ఒక కుర్చీ విరిగిపోయింది. కొన్ని పుస్తకాలు నానా రసాభాసగా క్రింద విరజిమ్మబడివున్నాయి - గోడల మీది పటాలు రెండు మూడు బ్రద్దలై, గాజు పెంకులు తివాచీమీద చెదిరి వున్నాయి.

తాను అక్కడకు రావడానికి ఒక గంట క్రితమో, అరగంట క్రితమో మహాభయంకరమైన ముష్టియుద్ధం జరిగి వుంటుందని తోచింది చిన్న రణరంగంగా వుంది ఆ గది

అల్లకల్లోలంగా వున్న ఆ గదిని నరేంద్రలాల్ జాగ్రత్తగా పరిశీలించాడు. ఒక ప్రక్కకు ఒరిగిపడిపోయివున్న టేబుల్ క్రింద మిలమిల ఏదో మెరుస్తోంటే తటాలున పైకితీసి చూశాడు అది ఆరుగుళ్ళ రివాల్వర్. రివాల్వర్‌లోని ఆరు తూటాలు అలాగే చెక్కుచెదరకుండా వున్నవి

ఆ రివాల్వరును తన జేబు రుమాలుకు భద్రంగా చుట్టి అతడు దానిని తన కోటుజేబులో పెట్టుకున్నాడు. ఈ దెబ్బలాటలో గోపాలరావునాయుడు కూడా ఇరుక్కున్నాడా ? ఇరుక్కుని వుంటే అతడు ఇప్పుడు ఏమైనట్లు ? ఎక్కడికి వెళ్ళినట్లు ? ఈ కుస్తీ ఎవరి మధ్య జరిగినట్లు ?

డిటెక్టివు మరొకసారి మేడమీదికి వెళ్ళాడు. గోపాలరావునాయుడు పడక గదిని పరిశీలించాడు మంచం ప్రక్కనే వున్న చిన్న బల్లమీద త్రీకాసిల్స్ సిగరెట్ టిన్ను, అగ్గిపెట్టె వున్నవి అందులో ముఖ్యమైనదేది కనిపించలేదు. ప్రక్కమీద ప్రకృతివైద్యం, అనే పుస్తకం వుంది. అతడు తిరిగి క్రిందకు వచ్చాడు హాలులో హోటల్ కుర్రవాడు భోజనం తీసుకువచ్చిన కారియర్ వున్నది మళ్ళీ తాను చూసిన గదులన్నీ ఒకసారి చూసి కిటికీగుండానే బయటకు దూకి తిన్నగా రోడ్డుమీదికి వచ్చాడు

అతని మనస్సులో అనేక భావాలు పరంపరగా ఒకదాని వెనుక ఒకటి తోచసాగినవి. ఆ యోచనలలో రోడ్డు కిరుప్రక్కలవున్న తోటలనుంచి వీస్తున్న మందానిలంలోని సౌఖ్యం అతనికి తట్టనే లేదు.

తిరిగి హోటల్‌కు వచ్చి, హాలులో టిక్‌టిక్ మంటున్న గోడ గడియారం వంక చూడగా 10-30 అయివుంది.

"ఎన్నసార్, నాయుడును మీట్ చేస్తిరా ?" అన్నాడు అయ్యర్.

అక్కడ తాను చూసినదేమీ చెప్పక "ఇంతవరకు కనిపెట్టుకుని కూర్చుని వున్నాను. ఎక్కడికి వెళ్ళాడో తిరిగి రాలేదు" అన్నాడు నరేంద్రలాల్.

"బోయి కారియర్ తీసుకువెళ్ళినపుడు హాలులోపెట్టి పొమ్మని పైనుంచి కేకవేశాడంటనే."

"ఆ తర్వాత బయటకుపోయి వుండకూడదా ? ఆకలివేస్తున్నది? ముందు భోజనం."

"వేన్నీరు మరిగివుంది. పోయి స్నానంచేసి రండిమీ "

(సశేషం)